# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 15 సంచిక : 22 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 20-12-2025 పేజీలు : 12 వెల రూ.3/


## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

**డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్**

**లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి**

**కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు**



హైదరాబాద్, **డిసెంబర్ 19**

నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులుమిగతా 2లో...

## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

**సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు**


**హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్**

**ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా**



న్యూఢిల్లీ, **డిసెంబర్ 19**

పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తనమిగతా 2లో...



## భారత్‌తో సంబంధాల కోసం.. డిఫెన్స్ పాలసీపై ట్రంప్ సంతకం

**డిఫెన్స్ పాలసీలో కీలక అంశాలు**

**డిఫెన్స్ రంగంలో భారత్‌తో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం**

**స్వేచ్ఛాయుత, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంత ఉమ్మడి లక్ష్యాల సాధన**

**చైనాతో జరుగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం పొందడం**




## ఉద్యోగ అభ్యర్థులు నిజాయతీకి ప్రాధాన్యత ఇవ్వాలి

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**హైదరాబాద్‌లో పీఎస్‌సీ ఛైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము**

**నైపుణ్యం లేకపోయినా శిక్షణతో మెరుగుపరచవచ్చు, నిజాయతీ లోపిస్తే కష్టమని వ్యాఖ్యలు**

**అణగారిన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథం అభ్యర్థుల్లో ఉండాలని సూచన**



హైదరాబాద్, **డిసెంబర్ 19**

ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి నిజాయతీ, సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్బోధించారు. ఈ రెండు లక్షణాలు అత్యంత కీలకమని, వీటి విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె స్పష్టం చేశారు.మిగతా 2లో...

## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

**74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం**

**రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి**



హైదరాబాద్, **డిసెంబర్ 19**

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

**తిరుపతి,భీమవరంలకు తొలి రెండు స్థానాలు**

అమరావతి **డిసెంబర్ 19**

ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025 లను కూటమి సర్కార్ ప్రకటించింది. తిరుపతి మున్సిపాలిటీకి గోల్డ్ అవార్డు, భీమవరం మున్సిపాలిటీకి సిల్వర్ అవార్డులు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలకు ఈ అవార్డులు ప్రకటించగా..మిగతా 2లో...

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

**9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ**

**సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా**



అమరావతి, **డిసెంబర్ 19**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. మిగతా 2లో...

## ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి

### పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

**గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు**

**ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి**

**గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్**



రాజన్నసిరిసిల్ల, **డిసెంబర్ 19**

పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు...

**నాలుగు పరీక్షలకు కొత్త తేదీలు**

**హెూలీ, రంజాన్ పండుగల నేపథ్యంలో తేదీల సవరణ**

**మార్చి 3, 20 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా**

**కొత్త టైం టేబుల్‌ను విడుదల**

2లో.



8లో.

**భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన.**

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)
స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్-ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు
తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి
# అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి






(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల (పీఎస్సీ) చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, "అభ్యర్థులలో నైపుణ్యాలు లేదా సామర్థ్యాలు తక్కువగా ఉంటే, వాటిని శిక్షణ కార్యక్రమాలు, ఇతర వ్యూహాల ద్వారా మెరుగుపరచవచ్చు. కానీ, సమగ్రత, నిజాయతీ లోపిస్తే మాత్రం పరిపాలనలో అధిగమించలేని పెను సవాళ్లు ఎదురవుతాయి. అందుకే నియామక ప్రక్రియలో చిత్తశుద్ధికి కమిషన్లు పెద్దపీట వేయాలి" అని అన్నారు. ప్రభుత్వ సేవకులుగా బాధ్యతలు చేపట్టాలనుకునే యువతకు సమాజంలోని అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల కోసం పనిచేయాలనే తపన ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

### మహిళల పట్ల సున్నితత్వం అవసరం

ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సివిల్ సర్వెంట్లు మరింత సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అభ్యర్థులలో జెండర్ సెన్సిటైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు, సేవలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయి" అని ఆమె వివరించారు. నిష్పాక్షికత, కొనసాగింపు, స్థిరత్వం వంటి కీలక లక్షణాలను ప్రభుత్వ పాలనకు అందించేది 'శాశ్వత కార్యనిర్వాహక వర్గం' అని, ఈ వర్గాన్ని ఎంపిక చేసే బాధ్యత పీఎస్సీలదేనని ఆమె గుర్తుచేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రజోపయోగ విధానాలు సక్రమంగా అమలు కావాలంటే ఈ అధికారుల సమగ్రత, సున్నితత్వం, సామర్థ్యం చాలా ముఖ్యమని తెలిపారు.

### 'వికసిత భారత్' లక్ష్య సాధనలో కీలక పాత్ర

మారుతున్న సాంకేతిక సవాళ్లను ముందుగానే ఊహించి, నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడంపై కమిషన్లు ద ృష్టి సారించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, విభిన్న సంస్క ృతులకు నిలయంగా ఉన్న భారతదేశానికి అన్ని స్థాయిలలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు. "త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా మనం పయనిస్తున్నాం. ఈ లక్ష్యాల సాధనలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు.
ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిషు? దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీత్ జోషి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ లో ఉండడం తెలిసిందే.

## భారత్‌తో సంబంధాల కోసం..
# డిఫెన్స్ పాలసీపై ట్రంప్ సంతకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19
భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలకమైన వార్షిక రక్షణ విధాన బిల్లుపై (డిఫెన్స్ పాలసీ) సంతకం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాతో కొనసాగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం సాధించడానికి క్వాడ్ కూటమి ద్వారా భారత్‌తో సంబంధాలను విస్త ృతం చేయాలని అమెరికా భావిస్తోంది.
ట్రంప్ సంతకం చేసిన ది నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్-2026లో భారత్?తో రక్షణ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం, క్వాడ్ కూటమి ద్వారా స్వేచ్ఛాయుతమైన, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంత లక్ష్యాలను సాధించడం, చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొని అమెరికా ప్రయోజనాలను పరిరక్షించడం వంటి అంశాలు ఉన్నాయి.
ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, దేశీయంగా, విదేశాల నుంచి వచ్చే బెదిరింపుల నుంచి దేశాన్ని కాపాడటానికి, రక్షణ పారిశ్రామిక రంగ పునాదులను బలోపేతం చేయడానికి ఈ చట్టం ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. భారత్‌తో రక్షణ రంగంలో మరింత సహకారం ద్వారానే ఇండో-పసిఫిక్ రీజియన్ లో చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.
ఈ బిల్లు అమలులోకి వస్తే ఇరు దేశాల మధ్య సంయుక్త సైనిక విన్యాసాలు, రక్షణ వాణిజ్యం, విపత్తుల సమయంలో మానవతా సహాయం, సముద్ర భద్రత వంటి అంశాల్లో సహకారం వంటి ప్రయోజనాలు ఉండనున్నాయి.

# ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి

(మొదటి పేజీ తరువాయి)
గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పల్లెపల్లెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు. గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు
ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

(మొదటి పేజీ తరువాయి)
అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు
నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

(మొదటి పేజీ తరువాయి)
నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)
తిరుపతి మొదటిస్థానం, భీమవరం మున్సిపాలిటీ రెండో స్థానం సొంతం చేసుకున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో విద్యుత్ వినియోగం, ఆదా చేయడంలో కృషి చేసిన మున్సిపాలిటీలకు ఈ అవార్డులు లభించాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025లోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తా చాటింది. గ్రూప్ -11 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. వరసగా నాలుగో ఏడాది సైతం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డును సాధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సహా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో ఏపీ సాధిస్తున్న పురోగతి, విద్యుత్తు ఆదాలో రాష్ట్రం సాధించిన విజయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. కాగా, జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా గత ఆదివారం నాడు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్రం తరఫున ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎల్.శివశంకర్ అందుకున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడలో శనివారం నాడు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపల్ కమిషనర్లు అవార్డులు అందుకోనున్నారు.

# ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు...

అమరావతి, డిసెంబర్ 19
ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. హెూలీ, రంజాన్ పండుగల దృష్ట్యా కొన్ని పరీక్షల తేదీలను సవరిస్తూ ఇంటర్ బోర్డు శుక్రవారం కొత్త టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఈ మార్పుల ప్రకారం మొత్తం నాలుగు పరీక్షల తేదీలు మారాయి. వివరాల్లోకి వెళితే, 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి 3న (హెూలీ) జరగాల్సిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం మ్యాథమెటిక్స్ పేపర్-2ఏ, సివిక్స్ పేపర్-2 పరీక్షలను మార్చి 4వ తేదీకి వాయిదా వేశారు. అదేవిధంగా, మార్చి 20న (రంజాన్) నిర్వహించాల్సిన ప్రథమ సంవత్సరం అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1 పరీక్షలను మార్చి 21కి మార్చారు. మిగిలిన పరీక్షలన్నీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా జరుగుతాయని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి.
ప్రభుత్వం ప్రకటించిన 2026 సెలవుల జాబితాను అనుసరించి ఈ మార్పులు చేసినట్లు బోర్డు తెలిపింది. సవరించిన టైం టేబుల్‌ను విద్యార్థులు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవాలని, దానికి అనుగుణంగా పరీక్షలకు సిద్ధం కావాలని అధికారులు సూచించారు.

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)
ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన

నంద్యాల బ్యూరో, డిసెంబర్ 19
భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనార్థం శ్రీశైలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు, తన కుటుంబానికి లభించిన గొప్ప అదృష్టమని తెలిపారు. పరమశివుని మరియు అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. శ్రీశైల దేవస్థానంలో శివశక్తుల దర్శనం తనకు, తన కుటుంబానికి మరపురాని అనుభూతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చివరగా "జై భారత్%ా% జై హింద్%ా%" అని నినాదం చేశారు.

## క్రిస్మస్, న్యూ ఇయర్ 'గిఫ్ట్' లింకులతో జాగ్రత్త: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



పండుగ సీజన్‌ను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు విసిరే గిఫ్ట్ కార్డుల వలలో పడి మోసపోవద్దని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రజలను హెచ్చరించారు. శుక్రవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, క్రిస్మస్ మరియు నూతన సంవత్సర వేడుకల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఆశ చూపి.. నిలువునా దోచుకుంటారు!

పండుగ సందడిని క్యాష్ చేసుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఇన్ స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలను వాడుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. "గిఫ్ట్ కార్డులు గెలుచుకోండి" లేదా "భారీ డిస్కౌంట్లు పొందండి" అంటూ వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేస్తే బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. జిల్లా ఎస్పీ వారి కీలక సూచనలు: అపరిచిత లింకులు వద్దు: సోషల్ మీడియా లేదా ఈ-మెయిల్స్ ద్వారా వచ్చే గిఫ్ట్ లింకులపై క్లిక్ చేయవద్దు.

సమాచారం పంచుకోవద్దు: పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ వివరాలు మరియు ఓటిపి (%ూా%)లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వ్యక్తులకు లేదా లింకులకు ఇవ్వకండి. అప్రమత్తతే రక్షణ: ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో వస్తువుల కొనుగోలు సమయంలో అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే వాడాలి.బాధితులు వెంటనే స్పందించాలి

ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. బాధితుల సమాచారం అత్యంత గోప్యంగా ఉంచబడుతుందని, భయం వీడి ముందుకు రావాలని కోరారు.ఫిర్యాదు చేయాల్సిన మార్గాలు: నేషనల్ సైబర్ హెల్ప్ లైన్ నంబర్: 1930 కు తక్షణమే కాల్ చేయండి. వెబ్‌సైట్: �“ఉఉ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చు. లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా జిల్లా సైబర్ ల్యాబ్ పోలీసులను సంప్రదించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

## క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ లింక్ లను పంపిస్తున్న సైబర్ నేరగాళ్లు, క్లిక్ చేస్తే.. ఖాతా ఖాళీ.

ఫేస్బుక్, వాట్సాప్ మరియు ఇతర సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్న మెసేజ్స్ కు స్పందించకండి.

తెలియని లింకులను, ఏపీకే ఫైల్ లను క్లిక్ చేయవద్దు...సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దు.

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చెయ్యడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని నంద్యాల జిల్లా ప్రజలు అప్రమతంగా ఉండాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సంధరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ



వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలను లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దు. చిన్నగా %వి%500 గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండని వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుంది.

కావున ఎటువంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై మరియు ఏపీకే ఫైల్ క్లిక్ చేయవద్దని, అదేవిధంగా మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు. మీ వ్యక్తిగత వివరాలు మీ ఫోన్ నంబర్ ఆధారంగా మీ బ్యాంక్ ఎకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ అవుతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు మరియు మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చెయ్యాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ %ఉఉ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% లో ఫిర్యాదు చేయాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు.

## నంద్యాల ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ చర్యను తీవ్రంగా ఖండించి నిరసన కార్యక్రమం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బీహార్ ప్రభుత్వం నిర్వహించిన 'సంవాద్' కార్యక్రమంలో ముస్లిం మహిళా ఆయుష్ వైద్యురాలు డాక్టర్ నుస్రత్ పర్వీన్ హిజాబ్‌ను బహిరంగంగా బలవంతంగా లాగి అవమానించిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ, నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఈ రోజు గాంధీ చౌక్‌లో నిరసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి మౌలాన అబ్దుల్లా రషాది (కన్వీనర్, ముస్లిం జేఏసీ), ఎస్ఎండి అబులైస్ (వ్యవస్థాపక అధ్యక్షుడు), ఎస్ అబ్దుల్ సమద్ (అధ్యక్షుడు, జమాతే ఇస్లామీ హింద్), ఎజాజ్ హుస్సేన్ (అధ్యక్షుడు, ఎస్‌డి పి ఐ) ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో సీపీఐ నాయకులు బాబా ఫక్రుద్దీన్, ఇన్సాఫ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రియాజ్, కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు మస్తాన్, ఏఐసిటీయు నాయకులు మహమ్మద్ గౌస్, సీపీఎం లక్ష్మణ్,మహిళా నాయకురాళ్ళు జరీనా బేగం, సల్మా,



బాజీ హలీమా సాదియా,ఏఐఎంఐఎం నాయకులు అయ్యూబ్, సమీర్, మౌలానా రియాజ్, కూరగాయల మార్కెట్ అధ్యక్షులు అర్షద్, జాకీఉల్లా, మజీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నిరసనకారులు బీహార్ సీఎం నితీష్ కుమార్ చర్యను మహిళల గౌరవం, మత స్వేచ్ఛ, మానవ హక్కులపై దాడిగా అభివర్ణించారు. ఈ చర్య ముస్లిం మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని, ముస్లిం సమాజానికి తీవ్ర వేదన కలిగించిందని తెలిపారు. నితీష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను టార్గెట్ చేస్తూ, ముస్లిం జీవన విధానాన్ని అవమానిస్తూ హిందూ-



ముస్లిం సోదరభావాన్ని దెబ్బతీసే రాజకీయాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

ఈ సంఘటన వల్ల తీవ్రంగా గాయపడిన డాక్టర్ నుస్రత్ పర్వీన్ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. మైనారిటీలపై ద్వేషాన్ని ప్రదర్శించిన నితీష్ కుమార్ తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని, బాధిత మహిళా వైద్యురాలికి న్యాయం చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

మహిళల గౌరవం, మత స్వేచ్ఛను కాపాడేందుకు అన్ని వర్గాలు ఐక్యంగా నిలబడాలని నిరసనకారులు పిలుపునిచ్చారు.

## ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి. అనుబంధం) పోరాట ఫలితంగా మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు యధావిధిగా ఉద్యోగాలు కొనసాగింపు పై హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడం పట్ల హర్షం.




పల్లె వెలుగు నంద్యాల రూరల్.

రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాంటాక్ట్ కార్మికులకు 50 సంవత్సరాలు పైబడిన వాళ్లకి ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్. (ఏఐటియుసి) వివిధ రూపాల్లో పోరాటం నిర్వహించిన ఫలితంగా హైకోర్టు స్టేటస్కో ఇచ్చి ప్రతి వాదులకు నోటీసులు పంపడం పట్ల ఏఐటియుసి పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా నగర్ లోని వైయస్సార్ విగ్రహం ఎదుట బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి మురళీధర్ ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్%డ% వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి సుశీలమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసమ్మ, రాజమ్మ, వెంకటేశ్వర్లమ్మ, రమణమ్మ, హరిప్రియ, వెంకటసుబ్బమ్మ, వెంకట లచ్చుమ్మ, సునీత, నాగేంద్రమ్మ, లక్ష్మీనరసమ్మ, శ్రీనివాసులు లక్ష్మీదేవి, సులోచన, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై లోపిస్తున్న చిత్తశుద్ధి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 19:

గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై అధికారులలో చిత్తశుద్ధి లోపించినట్లు ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం పనులను పగడ్బందీగా నిర్వహించాలని ప్రతినెల మూడవ శనివారం నాడు స్వచ్ఛ దివస్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతూ ఉన్నారు. ఈ పనులను నిర్వహించేందుకు గాను మండల స్థాయిలో ఉన్న అధికారులను గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులుగా నియమించారు.ఇందులో ఎంపీడీఓ తహసీల్దార్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఎన్ ఆర్ జి ఎస్, విద్యా శాఖ, ట్రాన్సకో, హౌసింగ్, అంగన్వాడి, వెలుగు శాఖ లోని టెక్నికల్ అసిస్టెంట్లను, వ్యవసాయ శాఖ కు చెందిన అధికారులను ప్రత్యేక అధికారులు కానీ నియమించి స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశాలిచ్చారు. ఈ విషయంలో ప్రత్యేక అధికారులుగా నియమితులైన కొంతమంది మమ అనే రీతిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యర్రగుంట్ల గ్రామానికి ప్రత్యేక అధికారిగా నియమితులైన ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ మూడు నెలల కాలం నుండి స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొనడం లేదు. ఈ విషయంపై సంబంధిత అధికారులు కూడా దృష్టి సారించకపోవడం వాళ్ళ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరులు గా ఉన్న సర్పంచులు కార్యక్రమంలో భాగస్వామ్యం వహించి ఉండాల్సి ఉండగా చాలామంది సర్పంచులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.మరి కొంతమంది సర్పంచులకు అధికారులు అసలు పిలవడం లేదని గ్రామ ప్రథమ పౌరులు అలకపూనారు. ఒక్క పార్నపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ షబ్బీర్ మాత్రం కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారు.గత



నెలలో స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగినప్పుడు మండల స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న అబ్దుల్ రహమాన్ పారిశుధ్యం పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్యం పై వారం రోజులలో మార్పు రాకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. తర్వాత మండల అభివృద్ధి కోసం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని అప్పటి ప్రత్యేక అధికారి అబ్దుల్ రహమాన్ పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీలతో చేయడంతోపాటు తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ మండలాన్ని నడిపించారని ప్రజలు అబ్దుల్ రహమాన్ సేవల పట్ల కొనియాడారు. కస్తూరి బా పాఠశాలలో వసతులు లేక ఇబ్బందులు పడుతున్న క్షణంలో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా ఐదు లక్షల రూపాయలను స్పెషల్ ఆఫీసర్ మంజూరు చేయించారు. అయితే ఉన్న ఫలంగా స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ ను రుద్రవరం మండలానికి కలెక్టర్ బదిలీ చేశారు. ఇక్కడ స్పెషలాఫీసర్ గా శిశు సంక్షేమ శాఖలో ప్రాజెక్టు డైరెక్టర్ గా ఉన్న లీలావతిని నియమించారు. స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన లీలావతి రెండు కార్యక్రమాలకి పరిమితమైపోయారు. మండల స్థాయి అధికారులు తమకు కేటాయించిన గ్రామాలకి పరిమితమైపోతున్నారు. పారిశుధ్యం పనులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు వెళ్లిన నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి లలిత బాయ్ నవంబర్ 20న బండి ఆత్మకూరులో పారిశుధ్యం పై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు అందర్నీ గ్రామానికి రప్పించడంతోపాటు, అదనంగా హరిత రాయబారులందరిని రప్పించి పారిశుధ్య పనులను చేయించారు. పారిశుధ్య పనులు చక్కగా జరుగుతున్నాయంటూ కితాబు ఇస్తూనే, ఐవిఆర్ఎస్ ద్వారా గ్రామ ప్రజలకు ఫోన్లు వచ్చినప్పుడు నంబర్లు నొక్కడం లోనే తంటాలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అయితే శనివారం నాడు జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఐనా పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారిపై జిల్లా అధికారులు నిఘా ఉంచి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

## దేవరగట్టులో అమావాస్య పూజలు పూజల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్





**దేవరగట్టు ఆలయానికి భారీ విరాళం**

**హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 19**

దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో భాగంగా స్వామివారికి జలాభిషేకం రుద్రాభిషేకం తో పాటు ఆకు పూజ నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు ఈ. గోవింద్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానికి విచ్చేసిన కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం కోసం ప్రతి నెలా రూ.15,000 విరాళం అందిస్తామని ప్రకటించారు. భక్తులకు ఆహారసేవలు అందించడంలో ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ వీరనాగప్ప, మండల కమిటీ సభ్యులు, మైనారిటీ మండల అధ్యక్షులు మొయిన్, టిడిపి నాయకులు వీరన్న గౌడ్, లోకేష్ నాయక్, హుస్సేన్ పీరా, దీదీ, నాగప్ప, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## భగవత్ భక్తి తో శాంతి, సుఖ, సంతోషాలు సాధ్యం



**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**కర్నూలు . డిసెంబర్ 19 . (పల్లె వెలుగు ):**

భగవద్భక్తితో శాంతి, సుఖ,సంతోషాలు అంతటా విజయం సాధ్యమని సనాతన ధర్మాన్ని ఆచరిస్తే శాంతి అని విస్మరిస్తే అశాంతి అని సనాతన ధర్మమంటే నిత్యము, శాశ్వతము అయిన ఆత్మస్వరూపాన్ని తెలుసుకోవడమేనని తిరుమల, తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం మదార్ పురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు అనేక ఆధ్యాత్మిక విషయాలు తెలియపరిచారు. ముఖ్యంగా యువతరం తల్లిదండ్రులను గురువు, దైవాలను పెద్దలను ఎంతో భక్తిశ్రద్ధలతో సేవించాలని ఆయన కోరారు. భగవత్ భక్తితో మెలిగే వారికి అంతట విజయమేన ని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పర్యావరణ పరిరక్షణ విభాగ్ జిల్లా ప్రముఖ్ తోటహరి కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తులసి మొక్కలను ఇంటిలో పెంచుకోవాలని కోరారు, తద్వారా ఎంతో మంచి జరుగుతుందని అదేవిధంగా ధర్మో రక్షిత రక్షితః అని, వృక్షో రక్షిత రక్షితః అని ప్రతి ఒక్కరూ పర్యావరణ రక్షణ కోసం విరివిగా ఎన్నో మొక్కలను పెంచాలని, గోవులను సంరక్షించాలని కోరారు. గత

మూడు రోజులనుండి మదార్ పురం వెంకటేశ్వర స్వామి ఆలయం లో ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. నాలుగవ రోజు ముగింపు కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవాలయం ధార్మిక పరిషత్ అధ్యక్షులు మల్లు వెంకట్ రెడ్డి,మదార్ పురం గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు, మదార్ పురం సర్పంచ్ జయలక్ష్మి,గ్రామ పెద్దలు, మరియూ వైద్యం రామనాయుడు,తోట హరి కృష్ణ,హరి సింహ నాయుడు, బోగోలు వెంకటరామిరెడ్డి, రామచంద్ర, జనార్దన్ రెడ్డి, రంగన్న,గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది పుణ్యక్షేత్రంలో పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు

## దేశానికి, మా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదములు సీఎం సార్.

**సీఎం చంద్రబాబుకు బ్రిక్స్ 11 వ సమావేశం ఆల్బమ్ అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**పల్లె వెలుగు న్యూఢిల్లీ.**

భారత దేశానికి, మా ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదములు సార్ అంటూ న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకు బ్రిక్స్ 11 వ శిఖరాగ్ర సమావేశం ఆల్బమ్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అందించారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బ్రెజిల్ (బ్రాసీలియా) లో నిర్వహించిన 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్ పుస్తకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ పుస్తకంలో బ్రెజిల్‌లో జరిగిన 11 వ బ్రిక్స్ సమావేశాల్లో నేను పాల్గొన్న ఫోటోలు, ప్రసంగాలు, చర్చలు పొందుపరచడం అద




ృష్టంగా, గర్వకారణంగా, అపార గౌరవంగా, అనుభవంగా భావిస్తున్నానని,

ప్రపంచ స్థాయిలో మహిళా సాధికారత, కృత్రిమ మేధస్సు (ఏ ఐ), వాతావరణ మార్పు, ప్రజాస్వామ్య విలువలు వంటి కీలక అంశాలపై జరిగిన చర్చల్లో భారతదేశం తరపున స్వరం వినిపించడం నిజంగా ఆనందాన్ని ఇచ్చిందని, భారత దేశానికి, మా ప్రజలకు సేవ చేసే ప్రతి అవకాశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పించడం ఆనందంగా ఉందని, బాధ్యతతో పనిచేస్తున్నానన్న సంతృప్తి ఇస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## బాల్య వివాహా రహిత సమాజం కోసం కృషి

**ఆత్మకూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ**

**మహానంది, పల్లె వెలుగు**

బాల్యవివాహాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆత్మకూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాల్యవివాహాల చట్టాల గురించి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. తల్లిదండ్రులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన లేకపోవడం వల్లే బాల్య వివాహాలు చేస్తున్నారన్నారు.బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.జిల్లా బాలల సంరక్షణ విభాగం సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్




మాట్లాడుతూ.. బాలల హక్కులు, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి,బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరించారు. గ్రామ స్థాయి బాల్య వివాహ నిరోధక అధికారులు వారికి ఉన్న అధికారాలను వివరించారు. సంరక్షణ అధికారి దర్గయ్య మాట్లాడుతూ.. గ్రామాల్లో, పట్టణాలలో చైల్డ్ వెల్ఫేర్, ప్రొటెక్షన్ కమిటీలు, బాల్య వివాహ నిరోధక కమిటీల ప్రాముఖ్యత గురించి, ప్రభుత్వ సంస్థలు బాల్య వివాహ రహిత భారతదేశం కోసం కలిసి పని చేయాలని కోరారు. మహానంది ఎఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బాల్య వివాహం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, బాల్య వివాహం చేయడంలో పాల్గొన్న వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాలికలు



విద్య ద్వారానే జీవితంలో ముందు ఉండగలరని, బాగా చదువుకొని ఉన్నత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. పోక్సో చట్టం, సైబర్ నేరాల గురించి వివరించారు. అనంతరం బాల్య వివాహాలు చట్ట విరుద్ధం పోస్టర్లు ఆవిష్కరించి,ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత,ఎంఈఓ– 2 విజయ్ కుమార్, ఎంపీహెచ్ఈవో హుస్సేన్ రెడ్డి,పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్ల పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ - 2025 ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని ఎస్.పి.జి. హైస్కూల్ ఆవరణలో ఈరోజు జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ - 2025 చాలా ఘనంగా జరిగింది. నంద్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్.ఎం.డి. ఫయాజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో దోహదపడతాయన్నారు. ఆధునిక కాలంలో సాంకేతిక విజ్ఞానం ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాలు ప్రతిభావంతంగా ఉన్నాయని ఆయన అభినందించారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి, అంతరిక్ష విజ్ఞానం మరియు నిత్యజీవితంలో సైన్స్ అప్లికేషన్లకు సంబంధించిన పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో డిఈఓ జనార్దన్ రెడ్డి , ఎంఈఓ బ్రహ్మం నాయక్ మరియు




వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలపై ఆంక్షల తొలగింపు.



**మంత్రి ఎన్ఎండి ఫరూక్ చొరవతో విద్యాశాఖ కొత్త సర్క్యులర్ జారీ.**

పల్లె వెలుగు నంద్యాల.

నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకల నిర్వహణకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారులు విధించిన ఆంక్షలు తొలగిపోయాయి. మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈ విషయంలో చొరవ తీసుకోవడంతో, విద్యాశాఖ అధికారులు పాత సర్క్యులర్‌ను సవరిస్తూ శుక్రవారం (డిసెంబర్ 19న) సరికొత్త ఉత్తర్వులను జారీ చేశారు.

ఈ నెల 10వ తేదీన జిల్లా విద్యాశాఖ అధికారులు ఒక సర్క్యులర్ జారీ చేస్తూ, జిల్లాలోని ఏ పాఠశాలలోనూ క్రిస్మస్ వేడుకలు నిర్వహించరాదని ఆదేశించారు. ఈ నిర్ణయం క్రైస్తవ మైనార్టీ వర్గాల్లో ఆందోళన కలిగించింది. ఈ విషయాన్ని మాజీ కౌన్సిలర్ కృపాకర్, సెక్రటరీ ప్రభుదాస్ తక్షణమే మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన మంత్రి ఫరూక్ వెంటనే జిల్లా విద్యాశాఖ మరియు ఉన్నతాధికారులతో మాట్లాడారు. మతసామరస్యాన్ని కాపాడాలని, పండుగలు జరుపుకోవడంపై అభ్యంతరాలు ఉండకూడదని సూచించారు. మంత్రి ఫరూక్ ఆదేశాలతో స్పందించిన అధికారులు, నేడు 19వ తేదీన కొత్త సర్క్యులర్ విడుదల చేస్తూ.. విద్యార్థులు, యాజమాన్యాలు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవచ్చని స్పష్టం చేశారు.విషయం తెలిసిన వెంటనే స్పందించి, సర్క్యులర్ మార్పుకు కృషి చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి క్రైస్తవ మైనార్టీ నాయకులు, పెద్దలు మరియు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సర్వమత సమానత్వాన్ని చాటిచెప్పేలా నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన.



పల్లె వెలుగు శ్రీశైలం.

భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనార్థం శ్రీశైలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు, తన కుటుంబానికి లభించిన గొప్ప అదృష్టమని తెలిపారు. పరమశివుని మరియు అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.శ్రీశైల దేవస్థానంలో శివశక్తుల దర్శనం తనకు, తన కుటుంబానికి మరపురాని అనుభూతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చివరగా "జై భారత్%ఔ% జై హింద్%ఔ%" అని నినాదం చేశారు.

## కడమల కాలువ బాధితుడికి బుడ్డా సహాయం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 19:



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామానికి చెందిన చిలకల వెంకటరమణ అనే వ్యక్తికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 35 వేల రూపాయలను మంజూరు చేయించారు. వెంకటరమణ గత కొద్ది కాలం నుండి అపెండిసైటిస్ వ్యాధికి గురై ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని మండల తెలుగు యువత అధ్యక్షుడు మద్దిగారి భూపాల్, బలరాముడు,ఆన్సర్ వలి రాజేష్,చాకలి రమణ, అ నకల బాలుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన 35 వేల రూపాయల చెక్కును వెలుగోడు మండలం వేల్పనూరు లో బాధితుడికి చెక్కును అందజేశారు. బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సహాయం అందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ నాయకులు బాధితుడు చిలకల వెంకటరమణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకి అవార్డు రాష్ట్ర ప్రజలకి గర్వకారణం.

**- 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,కి ఎకనామిక్ టైమ్స్ ప్రతిష్టాత్మకమైన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డు ప్రకటించడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అంతరం వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి అస్తవ్యస్త పాలనలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచ స్థాయి నాయకుడని కొనియా డారు.పారిశ్రామిక అభివృద్ధిలో అట్టడుగు చేరిన రాష్ట్రాన్ని చంద్రబాబు తన పాలనా దక్షతతో పారిశ్రామికంగా పరుగులు పెట్టిస్తున్నారని ప్రశంసించారు. తన 18 నెలల పాలనలో రాష్ట్రానికి రూ. 10.70 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి అటు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఇటు నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఘనత చంద్రబాబు,కి దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదును అభివృద్ధి చేసిన చంద్రబాబు, ఇప్పుడు మన రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలబెడతారనటం అతిశయోక్తి కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని ఐటి రంగంలో అగ్ర పధాన నిలబెట్టేందుకు కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ లకు రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కు ఘనముగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





పల్లె వెలుగు శ్రీశైలం.:

శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలానికి విచ్చేసిన భారత ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ కి శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందజేసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ వివేక్ యాదవ్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా , జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ , జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ , ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు ఘనముగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ధర్మపత్ని అనురాధ కుమార్ కూడా స్వామి వార్ల దర్శనార్థం హాజరయ్యారు.

# బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించిన ఐఎంఏ మహిళా వైద్య విభాగం.

**శ్రీ శారద విద్యాపీఠం పాఠశాలలో నిర్వహణ.**

**వివిధ అంశాలపై అవగాహన కల్పించిన మహిళా వైద్యులు మాధవి, అరుణకుమారి, రాధిక, సునీత,భారతి, లలిత.**

పల్లె వెలుగు
నంద్యాల జిల్లా బ్యూరో.





నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ లో ఉన్న శ్రీ శారదా విద్యాపీఠం ఉన్నత పాఠశాల బాలికలకు వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి మంచి విద్యార్థి లక్షణాల గురించి, మహిళా వైద్య విభాగం కార్యదర్శి, గైనకాలజిస్ట్ డాక్టర్ సునీత నెల వారి ఋతు క్రమ సమయంలో తీసుకోవలసిన శుభ్రత గురించి,మహిళా వైద్య విభాగం నిర్వాహక కార్యదర్శి గైనకాలజిస్ట్ డాక్టర్ రాధిక మంచి స్పర్శ,చెడు స్పర్శ లపై, రజస్వల అయిన సమయంలో శరీరంలో వచ్చే మార్పుల గురించి, మహిళా వైద్య విభాగం కార్యవర్గ సభ్యురాలు న్యూరాలజిస్ట్ డాక్టర్ భారతి విద్యార్థులపై మొబైల్,సోషల్ మీడియా ప్రభావం గురించి, ఐఎంఏ నంద్యాల అకాడమిక్ విభాగం కార్యదర్శి డాక్టర్ లలిత మానసిక ఒత్తిడిని అధిగమించడం అన్న అంశంపై, డాక్టర్ అరుణ కుమారి నీతి కథలతో బాలికలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం సామాజిక బాధ్యతలో భాగంగా,"కేర్ బియాండ్ క్లినిక్స్" ( క్లినిక్ లు దాటి సంరక్షణ) అనే పథకం చేపట్టి విద్యా సంస్థలలో వైద్య శిబిరాలు, వివిధ అంశాలపై అవగాహన సదస్సులు ఏడాది పాటు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు పాఠశాల ప్రధానాచార్యులు వెంకటకృష్ణ,పాఠశాల కమిటీ సభ్యులు వసుంధరా దేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 72వ సీనియర్ పురుషుల నంద్యాల జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక



వెలుగోడు. డిసెంబర్ 19 . (పల్లె వెలుగు ):

వెలుగోడు లో నిర్వహించిన నంద్యాల జిల్లా పురుషుల ఎంపిక పోటీలను నిర్వహించడం జరిగినది నంద్యాల జిల్లా వ్యాప్తంగా 100 మంది కబడి క్రీడాకారులు పాల్గొనడం జరిగినది. కబడ్డీ పోటీలను నంద్యాల జిల్లా బ్రాహ్మణ సేవ సమాఖ్య మహిళా ఉపాధ్యక్షురాలు చెన్నమరాజ వసుంధర దేవి జిల్లాస్థాయి కబడ్డీ పోటీల ఎంపిక కార్యక్రమం ప్రారంభించారు జిల్లాస్థాయిలో ఎంపిక అయిన కబడి క్రీడాకారులు 26.12 .2025 నుండి 28.12.2025 వరకు కర్నూలు జిల్లా పంచలింగాలో జరగబోయే 26 జిల్లాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో నంద్యాల జిల్లా జట్టు పాల్గొంటుందని నంద్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తెలియజేశారు.కబడ్డీ ఎంపిక పోటీలలో రామేశ్వర్ రెడ్డి, రమణ, బాబు నాయక్, పుల్లంరాజు ఆధ్వర్యంలో 14 మంది కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగినది. వెలుగోడు గ్రామానికి చెందిన మీసాల జమ్ములయ్య, కిరణ్ గంగపుత్ర వెలుగోడు కబడి క్రీడాకారులు పాల్గొన్నారు.



## వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో,,,,,,



పార్టీ అవగాహన సదస్సు,,,,,,,

జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కె.ఆర్ ముర హరి రెడ్డి,,,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 19

పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 175 నియోజకవర్గాల్లో గ్రామ, అసెంబ్లీ స్థాయి కమిటీల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో వాటి బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు వై.సి.పీ. పార్టీ కేంద్ర కార్యాలయం, తాడేపల్లిలో ఈ రోజు ఉదయం 10 గంటలకు “అవగాహనా సదస్సు” విజయవంతంగా ముగిసింది.ఈ సదస్సులో అన్ని జిల్లాల నుండి పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

కమిటీల నిర్మాణం, బాధ్యతలు, పార్టీ లక్ష్యాల సాధనపై వివరంగా చర్చించబడింది. వై.సి.పీ. స్టేట్ కో-ఆర్డినేటర్, పొలిటికల్ యాక్షన్ కమిటీ పిఎసి సమన్వయకర్తలు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని, కమిటీల సామర్థ్యం, పార్టీ ప్రజా సేవా బాధ్యతలపై మార్గదర్శకత్వం అందించారు కర్నూలు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కే.ఆర్. మురహరి రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు దారి నీరు చుట్టుప్రహరి గోడ కల్పించండి మహాప్రభు.

కాశి నాయనడిసెంబర్ 19. (పల్లె వెలుగు)



కాశినాయన మండలంలో వరికుంట్ల హరిజనవాడకు చెందిన గ్రామ ప్రజలు ఈరోజు నరసాపురం ప్రజా దర్బార్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథులుగా బద్వేల్ మాజీఎమ్మెల్యే. విజయమ్మ .యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి కి ఆ గ్రామ ప్రజలు కలసి మా గ్రామ స్మశాన వాటికకు దారి మరియు చుట్టు ప్రహరీ నీటి వసతులు కల్పించాలని వారిని వేడుకోగా వారు వెంటనే స్పందించి, తప్పనిసరిగా తగుసౌకర్యాలు కల్పిస్తామని మరియు ఈ కూటమి ప్రభుత్వంలో అందరికీ తగు న్యాయం చేస్తామని ,ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వారు అన్నారు. ఈ ప్రభుత్వం పేదల పాలిట ప్రభుత్వం ప్రజలకు అన్ని మేలులు చేకూర్చే ప్రభుత్వం ప్రతి కుటుంబానికి మూడు సెంట్లు హిందూ స్థలం మరియు నూతన బిల్డింగ్ ఏర్పాటు చేస్తామని, వారన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి. మండల అధ్యక్షులు రాజారెడ్డి. మరియు కాశినాయన మండల ఎస్సై యోగేంద్ర. మండల ఎమ్మార్వో. వెంకటసుబ్బయ్య. ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి. డిటి. రవిశంకర్. వరికుంట్ల టిడిపి నాయకులు. కొండ నరసింహారెడ్డి. కే బాల నాగయ్య. కృష్ణయ్య. వరికుంట్ల బాబు. మరియు. కడప జిల్లా స్నేహ టీవీ స్టాప్ రిపోర్టర్. వరికుంట్ల రాజశేఖర్ మరియు ,టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు తదితరు పాల్గొని పలు సమస్యలు విన్నవించుకున్నారు.

# పల్స్ పోలియోతో బాల భవిష్యత్తుకు భద్రత

### ప్రభుత్వ లక్ష్యం : ఒక్క చిన్నారి కూడా మిస్ కాకూడదు

### కొలిమిగుండ్లలో భారీ అవగాహన ర్యాలీ

కొలిమిగుండ్ల( పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్:-

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే సంకల్పంతో కొలిమిగుండ్ల మండలంలో ఆదివారం జరగబోయే ను అందరూ చిన్నారులు ఉపయోగించుకోవాలని భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ ర్యాలీ కీలకంగా నిలిచింది.కొలిమిగుండ్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాండ్ వరకు కొనసాగింది. పల్స్ పోలియో వల్ల చిన్నారులు శాశ్వత వికలాంగత్వానికి



గురయ్యే ప్రమాదం ఉందని, అలాంటి పరిస్థితులు రాకుండా ప్రభుత్వం ఉచితంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అధికారులు ప్రజలకు వివరించారు.ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా పోలియోను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని, అందులో భాగంగా ప్రతి గ్రామం, ప్రతి వీధి, ప్రతి ఇంటి వరకు చేరుకొని ఒక్క చిన్నారిని కూడా వదలకుండా చుక్కలు వేయించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు సహకరిస్తేనే ఈ ప్రభుత్వ సంకల్పం పూర్తిగా సఫలమవుతుందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ హరి చరణ్ రెడ్డి మాట్లాడుతూ, పల్స్ పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవి. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి వేయించటం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు.ర్యాలీలో సూపర్వైజర్ సుదర్శన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో దస్తగిరి బాబు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వకార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పల్స్ పోలియో విజయానికి తమ వంతు బాధ్యతను స్వీకరించారు.ప్రభుత్వం చేపట్టిన ఈ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైతే బాలల భవిష్యత్తు మరింత సురక్షితంగా మారుతుందని, ఆరోగ్యకరమైన రాష్ట్ర నిర్మాణానికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

పల్లెవెలుగు బేతంచెర్ల (డిసెంబర్ 19):-

**వి.బి. జి. రామ్. జి పేరును రద్దు చేయాలి**

**మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలి**

**మన రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీలు ఎంపీలు పార్లమెంట్లో కొత్త బిల్లును వ్యతిరేకించాలి**

**రాష్ట్రాలపై వేసిన భారాన్ని తగ్గించి మొత్తం నిధులు కేంద్రమే భరించాలి...... సిపిఎం**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ భారత బేకరీ నందు మహాత్మా గాంధీ చిత్రపటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లయ్య పూల మాలవేసి నివాళులర్పించి అనంతరం నల్ల బ్యాడ్జీలతో మౌన దీక్ష తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లయ్య, సిపిఎం పార్టీ పట్టణ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న విబి.జి.రాం జి పేరును తొలగించాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక్క సాధారణ పథకం గా అమలు చేయాలని చూడడం చాలా దారుణమని ఇప్పటివరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని వారన్నారు. గ్రామీణ కూలీలకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పక్కదారి పట్టించేందుకు ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించాలని చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారన్నారు, వ్యవసాయ పనుల పేరుతో 60 రోజుల ఉపాధిని సస్పెండ్ చేసి ఈ పథకాన్ని రైతులకు పోటీగా మారుస్తుందని వారు అన్నారు. ఈ పథకం అమలుకు ఇప్పటివరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేలకోట్ల అదనపు భారం వేస్తుందని మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగువేల కోట్ల అదనపు భారం పడుతుందని ఇప్పటికే లక్షల కోట్లు అప్పుల్లో ఉన్న రాష్ట్రం ఈ అదనపు భారాన్ని ఎలా భరించగలరని వారు విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలో కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని, మన రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీలు ఎంపీలు పార్లమెంట్లో దీన్ని వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాజబాబు, టింగు, నాగరాజు, వెంకటరమణ, వెంకటేష్ నాయక్,గఫార్,సోమ నాయుడు,మధు, వెంకట్రామిరెడ్డి, పరుశురాముడు, వెంకటేశులు పాల్గొన్నారు.

## 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సస్పెన్షన్ ను రద్దు చేయాలి...

- 104 (ఎం.ఎం.యు) ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా భవ్య యజమాన్యంపై కూటమి సర్కార్ చర్యలు తీసుకోవాలి...

- గ్రామ స్థాయిలో రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి 104 (ఎం.ఎం.యు) ఉద్యోగుల పాత్ర కీలకం...

- 104 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మండల వైద్యాధికారులైన ఫిర్దోస్, కేజియా దార్ లకు 104 సిబ్బంది వినతి పత్రం అందజేశారు...

( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం డిసెంబర్ 19 :-



రాష్ట్ర 104 ఉద్యోగుల సమస్యలను ఉన్నత అధికారులకు తెలియజేసినందుకు గాను 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి సస్పెన్షన్ లెటర్ ను ఇవ్వడం జరిగింది. వెంటనే ఈ సస్పెన్షన్ లెటర్ ను ప్రభుత్వం రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని, వెంటనే సస్పెన్షన్ కాబడిన 104 డ్రైవర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయినా ఆ ఉద్యోగిని ప్రభుత్వం విధులలో చేర్చుకోవాలని శుక్రవారం పెద్దకడుబూరు మండలంలోని 104 సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్ వీరేష్ మరియు డ్రైవర్ అబ్దుల్ నబి కలిసి మండల వైద్యాధికారులు ఫిర్దోస్, కేజియా దార్ లకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వివిధ రకాల డిమాండ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఈ వినతి పత్రంలో తెలిపారు.

- 104 (ఎం.ఎం.యు) ఉద్యోగులు ప్రభుత్వంను కోరిన ప్రత్యేక డిమాండ్స్...

1. భవ్య యజమాన్యం తగ్గించిన జీతాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి.
2. 104 ఉద్యోగులకు క్రితం మాదిరిగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలి.
3. 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలి.
4. 7నెలలు పూర్తి అయినా భవ్య యాజమాన్యం నిలిపివేసిన ప్లే స్లిప్పులు, నీయామక పత్రాలు, ఐడి కార్డులు వేంటనే ఇవ్వాలి.
5. 104సంజీవని ద్వారా గ్రామ ప్రజలకు దీర్ఘకాళిక వ్యాదులతో బీపీ, షుగర్, ఫిట్స్ మరియు ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికి నివారణ మందులను ప్రభుత్వమే అందించేలా చర్యలు తీసుకోవాలి.
6. పెండింగ్లో ఉన్న గత అరబిందో యాజమాన్యం బకాయిలను పూర్తిగా ఇవ్వాలి.
7. రాష్ట్రంలోని 104 ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెద్దకడుబూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 104 సంజీవని సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్ వీరేష్ మరియు డ్రైవర్ అబ్దుల్ నబి ప్రభుత్వాన్ని కోరారు...

## కర్నూలులో వైభవంగా చండీహోమం: భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని స్థానిక శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానము నందు అమావాస్యను పురస్కరించుకుని లోక కళ్యాణార్థం విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో ఆలయ ప్రాంగణంలో నవగ్రహ, లక్ష్మీ గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం అత్యంత వైభవంగా జరిగింది.

విశేష పూజలు %-% పారాయణాలు:

అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే ఆలయంలో హోమ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. లోక క్షేమం కోరుతూ నిర్వహించిన ఈ చండీహోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాహుకాల సమయంలో



రాహుకాల దుర్గా పూజ, లలితా సహస్రనామ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తుల నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

అన్నప్రసాద వితరణ:

పూజా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం భక్తులకు అమ్మవారి కృపా కటాక్షాలు



లభించాలని ఆకాంక్షిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## సీఎం సహాయ నిధి కొండంత అండ



**మహానంది, పల్లె వెలుగు :**

సీఎం సహాయ నిధి పేదలకు కొండంత అండగా నిలుస్తోందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వెలుగోడు మండలం వేల్పనూరులోని తన స్వగృహంలో మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన నూర్జహాన్, మోహన్ రావు, లక్ష్మీదేవిలకు మొత్తం రూ.1.05 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. గోపవరం సొసైటీ ఛైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి చొరవతో ఈ సాయం అందిందని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కర్నూలు పోలీసులకు ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి అవార్డు



- ఏటీఎం దొంగతనాల ముఠాను పట్టుకున్నందుకు దక్కిన గౌరవం
- డీజీపీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను కర్నూలు జిల్లా పోలీసు విభాగం ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి "అవార్డ్ ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్ (%ూదీజణ%)" కైవసం చేసుకుంది. మంగళగిరిలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ చేతుల మీదుగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఈ అవార్డును అందుకున్నారు.కేసు వివరాలు:2025 మొదటి త్రైమాసికంలో (జనవరి–మార్చి) ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న టేకూర్ గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎంను పెకలించి ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించిన అంతర్రాష్ట్ర ముఠాను కర్నూలు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ప్రధాన నిందితుడు షాహీద్ ఖాన్ (26 కేసులు), ఇమ్రాన్ ఖాన్ (15 కేసులు) సహా నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, దొంగతనానికి వాడిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా శాస్త్రీయంగా దర్యాప్తు చేసి ఈ ముఠా గుట్టు రట్టు చేయడాన్ని డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు.అధికారులకు అభినందనలు:ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, రూరల్ సీఐ చంద్రబాబునాయుడు, ఉలిందకొండ ఎస్సై ధనుంజయ, ఓర్వకల్లు ఎస్సై సునీల్ మరియు సిబ్బందిని డీఐజీ, ఎస్పీ అభినందించారు. ఈ అవార్డు స్ఫూర్తితో జిల్లాలో మరిన్ని కేసులను సమర్థవంతంగా ఛేదించి, ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

## ఫుడ్ డెలివరీ యాప్స్ పై రెస్టారెంట్లు ఏమంటున్నాయంటే...!

**–ఫుడ్ డెలివరీ యాప్స్‌ను వదిలేయాలనుకుంటున్న 35 శాతం రెస్టారెంట్లు**

భారీగా పెరిగిన కమీషన్లే ప్రధాన కారణమని సర్వేలో వెల్లడి

విస్తృత కస్టమర్ బేస్, వ్యాపార విస్తరణ వంటి ప్రయోజనాలతో కొనసాగింపుయాప్‌లతో లాభాలు పెరిగినా, మార్జిన్లు తగ్గుతున్నాయని వెల్లడి

ఎన్‌సీఏఈఆర్ సర్వేలో వెల్లడైన కీలక విషయాలు

భారతదేశంలో ఫుడ్ డెలివరీ యాప్‌ల వాడకంపై రెస్టారెంట్ల యజమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మూడు రెస్టారెంట్లలో ఒకటి, అవకాశం వస్తే ఈ యాప్‌లను వదిలేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ సర్వేలో తేలింది. దీనికి ప్రధాన కారణం యాప్‌లు వసూలు చేస్తున్న అధిక కమీషన్లే అని స్పష్టమైంది. అయినప్పటికీ, దాదాపు మూడింట రెండొంతుల మంది యాప్‌లతోనే కొనసాగుతామని చెప్పడం గమనార్హం.

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (%చీజూూజు=%) దేశవ్యాప్తంగా 28 నగరాల్లోని 640 రెస్టారెంట్లపై ఈ సర్వే నిర్వహించింది. ఈ సర్వే ప్రకారం, ఫుడ్ డెలివరీ యాప్‌లపై అసంతృప్తికి ముఖ్య కారణం అధిక కమీషన్లే. 2019లో సగటున 9.6 శాతంగా ఉన్న కమీషన్, 2023 నాటికి 24.6 శాతానికి పెరిగింది. ముఖ్యంగా చిన్న రెస్టారెంట్లకు బేరమాడే శక్తి లేకపోవడంతో, వారి లాభాలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో పాటు ప్లాట్‌ఫారమ్‌ల నుంచి సరైన కస్టమర్ సర్వీస్ లేకపోవడం, ఆర్డర్లు బాగా వస్తున్నా లాభాలు తక్కువగా ఉండటం వంటి కారణాలు కూడా ఉన్నాయి.

ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ, చాలా రెస్టారెంట్లు ఈ యాప్‌లనే నమ్ముకుని ఉన్నాయి. యాప్‌ల ద్వారా తమ రెస్టారెంట్ గురించి ఎక్కువ మందికి తెలియడం, తమ పరిధికి దూరంగా ఉన్న కస్టమర్లకు కూడా సేవలు అందించగలగడం వంటివి ప్రధాన ప్రయోజనాలుగా ఉన్నాయి. సొంతంగా డెలివరీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోకుండానే వ్యాపారాన్ని విస్తరించుకునే అవకాశం లభిస్తోందని యజమానులు చెబుతున్నారు.

ఈ సర్వే ప్రకారం, యాప్‌లలో చేరడం వల్ల 59 శాతం రెస్టారెంట్లు తమ భౌగోళిక పరిధిని విస్తరించుకున్నాయని, 52.7 శాతం రెస్టారెంట్లు మెనూలో కొత్త వంటకాలను చేర్చాయని, 50.4 శాతం మందికి కొత్త కస్టమర్లు పెరిగారని నివేదిక పేర్కొంది. మొత్తం మీద చూస్తే, ఫుడ్ డెలివరీ యాప్‌లతో రెస్టారెంట్ల బంధం లాభనష్టాల మధ్య కొనసాగుతోందని స్పష్టమవుతోంది. అధిక కమీషన్లు భారంగా మారినప్పటికీ, వ్యాపార విస్తరణకు ఈ వేదికలు తప్పనిసరిగా మారాయి.

### భారత ఎన్నికల ప్రధాన కమిషనర్

# జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన

**పల్లె వెలుగు శ్రీశైలం...**

భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనార్థం శ్రీశైలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు, తన కుటుంబానికి లభించిన గొప్ప అదృష్టమని తెలిపారు. పరమశివుని మరియు



అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.శ్రీశైల దేవస్థానంలో శివశక్తుల దర్శనం తనకు, తన కుటుంబానికి మరపురాని అనుభూతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చివరగా "జై భారత్%ొా% జై హింద్%ొా%" అని నినాదం చేశారు.





## పొలాల్లోని మట్టి నాణ్యతను పరీక్షించడానికి ఆరోగ్య కార్డు తప్పనిసరి.

- పెద్దకడుబూరు మండల వ్యవసాయ అధికారిని సుచరిత ఆధ్వర్యంలో కల్లుకుంట గ్రామంలో రైతు సమావేశం...
- పొలాల్లోని మట్టి నాణ్యతను పరీక్షించడానికి - మట్టి ఆరోగ్య కార్డును రైతులు పొందాలి...
- కార్యక్రమంలో కర్నూలు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారిని సునీత వెల్లడి...

( పల్లె వెలుగు న్యూస్ )

**పెద్దకడుబూరు మండలం డిసెంబర్ 19 :** మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని సుచరిత ఆధ్వర్యంలో శు క్రవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారిని సునీత పాల్గొన్నారు. అనంతరం ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పొలాల్లోని మట్టి యొక్క నాణ్యతను తెలుసుకొనుటకు మట్టి ఆరోగ్య కార్డు అనేది ఎంతో ప్రాముఖ్యమని రైతులకు వివరించారు. పొలాల మట్టి నాణ్యత గురించి సరైన సమాచారం అందించేందుకు ఈ మట్టి ఆరోగ్య కార్డు ఒక ముఖ్యమైన పత్రం అని పేర్కొన్నారు. ఇది వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో ఎంతో



సహాయపడుతుందన్నారు.

- మట్టి ఆరోగ్య కార్డు ప్రాముఖ్యత:

**1. మట్టి పోషక స్థితి తెలుసుకోవడం**
మట్టిలో ఉన్న నత్రజని (%చీ%), ఫాస్ఫరస్ (%ూ%), పొటాషియం (%ఖ%), సూక్ష్మ పోషకాలు వంటి వివరాలు తెలుసుకోవచ్చు.

**2. సరైన ఎరువుల వినియోగం**
అవసరమైన మేరకే ఎరువులు వాడటం వల్ల ఖర్చు తగ్గి, మట్టి దెబ్బతినకుండా ఉంటుంది.

**3. పంట దిగుబడి పెరుగుదల**
మట్టి అవసరాలకు అనుగుణంగా ఎరువులు, పోషకాలు అందించడం వల్ల పంట దిగుబడి పెరుగుతుంది.

**4. మట్టి ఆరోగ్యం పరిరక్షణ**
మట్టి సారాన్ని కాపాడుకోవడంలో, దీర్ఘకాలం ఉత్పాదకత నిలుపుకోవడంలో ఇది సహాయపడుతుంది.

**5. పర్యావరణ పరిరక్షణ**
అధిక ఎరువుల వినియోగం తగ్గడంతో భూమి, నీటి కాలుష్యం తగ్గుతుంది.

**6. సరైన పంటల ఎంపిక**
మట్టి స్వభావాన్ని బట్టి అనుకూలమైన పంటలను ఎంచుకోవచ్చు.

**7. వ్యవసాయ ఆదాయం పెంపు**
ఖర్చులు తగ్గి, దిగుబడి పెరగడం వల్ల రైతు ఆదాయం పెరుగుతుంది.

మట్టి ఆరోగ్య కార్డు రైతుకు మార్గదర్శకంలా పనిచేస్తుంది. ఇది శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడానికి, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికి ఎంతో అవసర%శీ. ఈ కార్యక్రమంలో కల్లుకుంట గ్రామ రైతులు , రైతు సేవ సిబ్బంది పవన్, గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల వెల్లువ.

### వినతులు స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే

**సిరివెళ్ల (పల్లె వెలుగు)**

సిరివెళ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు సి శివ మల్లేశ్వరప్ప అశ్విని కుమార్ ల అధ్యక్షతన శు క్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ అర్జీదారుల నుండి స్వయంగా వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ సేవలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు సిరివెళ్ల మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా క్రిందకు ఉన్నాయని సిరివెళ్ల పొలిమేర పరిధిలోని 999 సర్వే నెంబర్లు అర్హులైన దళితుల పేర్లు తొలగించి ఇతరుల పేర్లు ఆన్లైన్లో అడంగల్ లో



ఎక్కించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి ప్రజా సమస్యలు వెల్లు ఎత్తడంతో సుమారు మూడు గంటలపాటు ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. మొదట ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప తాసిల్దార్ విజయ శ్రీ ఇతర అధికారులు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రతి సమస్యను నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప నీటి సంఘం అధ్యక్షులు సుర రామ లక్ష్మీ రెడ్డి, బూసిరెడ్డి బీసీ ఫిదా హుస్సేన్ గిత్తల రాజు, కుమార్ ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అర్జీలు చేత పట్టుకొని వచ్చిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు అల్పహారము ఏర్పాటు చేశారు.

## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు... నాలుగు పరీక్షలకు కొత్త తేదీలు



హెూలీ, రంజాన్ పండుగల నేపథ్యంలో తేదీల సవరణ
మార్చి 3, 20 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా
కొత్త టైం టేబుల్‌ను విడుదల చేసిన ఇంటర్ బోర్డు

ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. హెూలీ, రంజాన్ పండుగల దృష్ట్యా కొన్ని పరీక్షల తేదీలను సవరిస్తూ ఇంటర్ బోర్డు శుక్రవారం కొత్త టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఈ మార్పుల ప్రకారం మొత్తం నాలుగు పరీక్షల తేదీలు మారాయి.

వివరాల్లోకి వెళితే, 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి 3న (హెూలీ) జరగాల్సిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం మ్యాథమెటిక్స్ పేపర్-2ఏ, సివిక్స్ పేపర్-2 పరీక్షలను మార్చి 4వ తేదీకి వాయిదా వేశారు. అదేవిధంగా, మార్చి 20న (రంజాన్) నిర్వహించాల్సిన ప్రథమ సంవత్సరం అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1 పరీక్షలను మార్చి 21కి మార్చారు.

మిగిలిన పరీక్షలన్నీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా జరుగుతాయని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి.

ప్రభుత్వం ప్రకటించిన 2026 సెలవుల జాబితాను అనుసరించి ఈ మార్పులు చేసినట్లు బోర్డు తెలిపింది. సవరించిన టైం టేబుల్‌ను విద్యార్థులు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవాలని, దానికి అనుగుణంగా పరీక్షలకు సిద్ధం కావాలని అధికారులు సూచించారు.

## విజయవాడ-విశాఖ ఎయిరిండియా విమానం రద్దు

విజయవాడ నుంచి విశాఖ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం రద్దు
టేకాఫ్‌కు ముందు సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలట్ప్రయాణికుల భద్రత దృష్ట్యా సర్వీసును నిలిపివేసినట్లు ప్రకటన
ప్రయాణికులకు హెూటల్ వసతి, టికెట్ రీఫండ్ ఆప్షన్లుఇటీవల ఎయిర్ ఇండియా విమానాల్లో తరచూ తలెత్తుతున్న సమస్యలు

విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాన్ని చివరి నిమిషంలో రద్దు చేశారు. టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది.
వివరాల్లోకి వెళితే, విమానం బయలుదేరడానికి ముందు నిర్వహించే తనిఖీల్లో పైలట్ సాంకేతిక లోపాన్ని గుర్తించారు. దీంతో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విమానాన్ని తిరిగి ర్యాంప్ వద్దకు తీసుకువచ్చారు. అనంతరం, ముందుజాగ్రత్త చర్యగా విమాన సర్వీసును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి తెలిపారు.విమానం రద్దు కావడంతో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు సంస్థ పేర్కొంది. ప్రయాణికులందరికీ హెూటల్‌లో వసతి, భోజన సదుపాయాలు కల్పించామని వెల్లడించింది. అలాగే, టికెట్ డబ్బులు పూర్తిగా వెనక్కి తీసుకోవడం (ఫుల్ రిఫండ్) లేదా మరో విమానంలో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం వంటి ఆప్షన్లు అందించినట్లు వివరించింది.ఈ వారం ప్రారంభంలో కూడా జెడ్డా నుంచి కోజికోడ్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం టైరు దెబ్బతినడంతో కొచ్చిలో అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. జెడ్డా విమానాశ్రయంలోని రన్‌వేపై ఉన్న ఏదో వస్తువు తగలడం వల్ల ఈ సమస్య తలెత్తిందని అప్పట్లో సంస్థ పేర్కొంది. మరోవైపు, ఉత్తర భారతదేశంలో పొగమంచు కారణంగా విమాన సర్వీసులకు అంతరాయం కలగొచ్చని ప్రయాణికులకు సూచనలు జారీ చేస్తోంది.

## బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి

**జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా పోస్టర్ల ఆవిష్కరణ**
**బాల్య వివాహాల వల్ల అనారోగ్య సమస్యలు, భవిష్యత్తు నాశనం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
కర్నూలు, డిసెంబర్ 19

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆదేశాల మేరకు "బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్" నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి
జి. కబర్ధి పిలుపునిచ్చారు. బాల్య వివాహ నిర్మూలనకు చేపట్టిన వంద రోజుల



జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గారితో కలిసి 'బాల్య వివాహ రహిత భారత్' బ్యానర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు.

అనారోగ్యానికి హేతువు:

ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తుతో పాటు వారి ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. 18 ఏళ్ల లోపు వివాహం వల్ల గర్భధారణ సమయంలో శిశువు మరణించే అవకాశం ఉందని, ఒకవేళ జన్మించినా అంగవైకల్యం లేదా బుద్ధిమాంద్యంతో పుట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బాల్య వివాహాలను నిరోధించడం వల్ల ఉన్నత విద్య, మంచి భవిష్యత్తు లభిస్తాయన్నారు.

పాఠశాలల్లో పోస్టర్ల ప్రదర్శన:

బాలల సహాయార్థం విడుదల చేసిన ఈ పోస్టర్లను జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, సూపర్వైజర్ రాజేశ్వరి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదా బేగం, లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధం ఓడింది.. న్యాయం గెలిచింది: కాంగ్రెస్ నేతల ధీమా

**కర్నూలు హెడ్ పోస్టాఫీసు ఎదుట కాంగ్రెస్ భారీ నిరసన**
**గాంధీ కుటుంబంపై కక్ష సాధింపులు మానుకోవాలని హెచ్చరిక**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ధర్మాసనం నిర్దోషులుగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష నేతృత్వంలో పార్టీ కార్యాలయం నుండి హెడ్ పోస్టాఫీసు వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా చేపట్టారు.బిజెపి కుట్రలు బట్టబయలయ్యాయి:

ఈ సందర్భంగా జిలాని భాష



మాట్లాడుతూ.. సుబ్రమణ్య స్వామి ద్వారా బిజెపి ప్రభుత్వం పెట్టించిన తప్పుడు కేసును కోర్టు కొట్టివేయడం సంతోషకరమన్నారు. ఆరు మిలియన్ డాలర్ల అవినీతి జరిగిందని అసత్య ఆరోపణలు చేశారని, కానీ నేడు 'సత్యమేవ జయతే' నిరూపితమైందని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని, దేశాభివృద్ధిని విస్మరించి కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానేసి దేశాభివృద్ధిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.నినాదాలతో హెూరెత్తిన ర్యాలీ:"అబద్ధం ఓడింది - న్యాయం గెలిచింది", "రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్ఎం ఖాద్రి భాష, డివి సాంబశివుడు, షేక్ ఖాజా హుస్సేన్, మహేంద్ర నాయుడు, సూర్య ప్రకాష్ రెడ్డి, దామోదరం రాధాకృష్ణ, వెంకటస్వామి తదితర నాయకులు, వార్డు ఇన్చార్జీలు పాల్గొన్నారు.

## అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. పోతిరెడ్డి నాగార్జున రెడ్డి .

**మాజీ ప్రభుత్వ సలహాదారు.**
**పి ఆర్ : ఆర్ డి. ఏపీ. అన్నారు**

పోరుమామిళ్ల డిసెంబర్ 19 (పల్లె వెలుగు)

దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అప్పులు చేయడంలో అగ్రస్థానంలో ఉందని. ఎలక్షన్లకు ముందు సంపాద సూచిస్తామని చెప్పిన చంద్రబాబు గారు ఇప్పుడు అప్పులు . సృష్టిస్తున్నారని. నాడు జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి శ్రీలంకగా మారుస్తున్నారని ఎలక్షన్లకు ముందు 14 లక్షల కోట్లు 15 లక్షల కోట్లు అని తన ఎల్లో మీడియా ఎల్లో పత్రికల్లో తప్పుడు ప్రచారం చేశారని. నేడు ప్రతి మంగళవారం . అప్పుల వారంగా మారిందని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో 1.66. ఆరు వేల కోట్లు అప్పులు చేశారని. ఇప్పుడు. ఇథియోపియా. సౌత్ సూడాన్ .తో పోటీ పడుతున్నారని. గత ప్రభుత్వంలో చేసిన అప్పుల్లో ఈ 18 నెల కాలంలో ఇప్పటికే 80% చేశారని. రెండు సంవత్సరాల కోవి డు. వల్ల ఆదాయం తగ్గిన. సంక్షేమ పథకాలను ఆపలేదని. కేంద్రం నిర్దేశించిన రుణ పరిమితికి మించి అప్పులు



చేయడం చంద్రబాబు .గారికి మొదటి నుండి అలవాటుగా మారింది. 2014 నుండి 2019 వరకు మధ్యలో ఏకంగా 16, 418 కోట్లు అప్పులు చేశారు. నాడు మద్యం ఆదాయంపై చేసిన అప్పులపై. చంద్రబాబు బృందం గగోలు పెట్టింది. కేంద్ర ఆర్థిక శాఖకు ఫిర్యాదు చేసింది .రాష్ట్ర శ్రీలంకగా మారుతుందని తన ఎల్లో మీడియా పత్రికల ద్వారా విష ప్రచారం చేసింది. నేడు చంద్రబాబు చేసింది ఏమిటి మద్యం ఆదాయాన్ని తాకట్టుపెట్టి అధిక వడ్డీకి 5.490. కోట్లు అప్పు చేశారు ఊరు వాడ బెల్ట్ షాపులు . పరిమిట్ రూముల తో. జనాన్ని మద్యం ఆంధ్ర ప్రదేశ్ గా .చేస్తున్నారని. సామాన్య కుటుంబాలు మద్యానికి బానిసలై అప్పుల పాలై కుటుంబ కలహాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. ఆర్థికంగా చితికి పోతున్నారని. ఇప్పుడు ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని తన ఎల్లో పత్రికల్లో మీడియాలో ప్రచారం చేస్తున్నారని. రాజధాని అమరావతికి. పోలవరానికి అని వేల కోట్ల అప్పులు చేస్తున్నారని అవి ఎక్కడ పోతున్నాయో ఎవరికీ తెలియదని. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అందరూ కూడా ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనే మేలని అంటున్నారని .రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు అని ఇప్పటికిప్పుడు ఎలక్షన్లు జరిపిన వైసీపీ అధికారంలోకి వస్తుందని సర్వేలు చెప్తున్నాయని. నాగార్జున రెడ్డి గారు అన్నారు.

## సింగపూర్‌లో మోసం చేస్తే ఇక కొరడా దెబ్బల శిక్ష.. ఎప్పటి నుంచి అంటే?

మోసాన్ని బట్టి 6 నుంచి
24 వరకు కొరడా దెబ్బలు

పెరుగుతున్న మోసాలను అరికట్టేందుకు సింగపూర్ ప్రభుత్వం చట్టంలో కీలక మార్పులు చేసింది. దీని ప్రకారం, మోసాలకు పాల్పడిన వారికి శిక్షగా కొరడా దెబ్బలు విధించనుంది. ఇది డిసెంబర్ 30వ తేదీ నుంచి అమలులోకి రానుంది. ఈ మేరకు సింగపూర్ ప్రభుత్వం వెల్లడించింది. గత నెలలో పార్లమెంటు ఈ మార్పులను ఆమోదించింది.
దేశంలో మోసపూరిత కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టడానికి నిబంధనల్లో మార్పులు చేసినట్లు సింగపూర్ హెూంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. స్కామర్లు, వారిని నియమించుకునేవారు, ఆయా ముఠాల్లో ఉన్న



వ్యక్తులకు కొరడా దెబ్బల శిక్షను విధించనున్నట్లు తెలిపింది.
స్కాములను ఎదుర్కోవడం జాతీయస్థాయిలో అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశమని, ఇటువంటి కేసులు, వీటి వల్ల కలిగే ఆర్థిక నష్టాలు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని పేర్కొంది.
స్కామర్లకు కనీసం ఆరు కొరడా దెబ్బల శిక్ష విధించనున్నట్లు వెల్లడించింది. సిమ్ కార్డులు సమకూర్చడం, సింగపూర్ ఐడీలు స్కామర్లతో పంచుకునే వారికి 12 కొరడా దెబ్బలు విధించే అవకాశం ఉంది. మోసాల తీవ్రతను బట్టి గరిష్ఠంగా 24 కొరడా దెబ్బలు విధించనున్నారు.
2020 నుంచి 2025 జూన్ మధ్య సింగపూర్‌లో నమోదైన మొత్తం నేరాలలో స్కామ్‌లు 60 శాతం ఉన్నాయని హెూం వ్యవహారాలు మరియు విదేశాంగ శాఖ సీనియర్ సహాయ మంత్రి సిమ్ ఆన్ పార్లమెంటుకు తెలిపారు. ఆ కాలంలో దాదాపు 1,90,000 స్కామ్ కేసులు దాదాపు 3.7 బిలియన్ సింగపూర్ డాలర్ల నష్టాన్ని కలిగించాయని చెప్పారు.
సింగపూర్ ప్రభుత్వ వెబ్‌సైట్ ప్రకారం, టాప్-5 స్కామ్‌లలో ఫిషింగ్, మోసపూరిత ఉద్యోగాలు, ఈ-కామర్స్ అండ్ ఆన్‌లైన్ షాపింగ్, పెట్టుబడుల స్కాం, చీటింగ్ ఉన్నాయి.

## ప్రజలకు అర్థమయ్యే రీతిలో సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయని పంచాయతీ అధికారి...



సమాచార హక్కు చట్టం బోర్డులో
సంబంధించి అధికారుల పూర్తి వివరాలు తెలుపని వైనం...
సమాచార హక్కు చట్టం బోర్డులో అధికారుల వివరాలు సక్రమంగా తెలపడం లేదంటే పంచాయతీకి వచ్చిన నిధులను ఎంత దుర్వినియోగం చేశారో చాలా స్పష్టంగా అర్థమవుతున్న విషయం...

రాజుపాలెం మండలం డిసెంబర్ 19 పల్లె వెలుగు

పర్లపాడు గ్రామపంచాయతీ పై మండల డెవలప్మెంట్ అధికారి చర్యలు తీసుకొని సమాచార హక్కు చట్టం బోర్డును ప్రజలకు అర్థమయ్యే విధంగా ఏర్పాటు చేసి నిధులను అన్యాక్రాంతం చేసిన సెక్రటరీ జాషువాను విధుల నుండి తొలగించాలి...

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...**

పర్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులో అధికారుల పూర్తి వివరాలు తెలియపరచలేదని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 వచ్చి 20 సంవత్సరాల గడుస్తున్న ఇంతవరకు పర్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయలేదని విద్యార్థి సంఘాలుగా మేము తెలియపరచినప్పటికీ ఈరోజు గురువారం ఏర్పాటు చేయడం జరిగింది, అయితే వాటిలో ప్రజలకు సంబంధించి అర్థమయ్యే రీతిలో సమాచార హక్కు చట్టం సంబంధించి సంబంధిత పౌర సమాచార అధికారి, సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి వివరాలు, వారి పేరు, వారి హోదా, ఫోన్ నెంబర్లు, వంటివి స్పష్టంగా కనబరచకుండా ఎవరికి అర్థం కాని రీతిలో బోర్డు ఏర్పాటు చేయడం చాలా దుర్మార్గమైన విషయమని వారు విమర్శించారు, సమాచార హక్కు చట్టం బోర్డునే ప్రజలకు తప్పుగా అర్థం అయ్యే రీతిలో ఏర్పాటు చేశారంటే పర్లపాడు గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులను వారి అకౌంట్లో జమ చేసుకొని వచ్చిన నిధులను ఎంత తప్పుగా లెక్కలు చూపించారనేది చాలా స్పష్టంగా అర్థం అవుతున్న విషయం అని వారు విమర్శించారు, తక్షణమే మండల డెవలప్మెంట్ అధికారి చర్యలు తీసుకొని ప్రజలకు అర్థమయ్యే రీతిలో సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని పర్లపాడు గ్రామపంచాయతీ నిధులను అన్యాక్రాంతం చేసిన సెక్రటరీ జాషువాను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం...

## ఎర్రవల్లి దీక్షకు మద్దతు తెలిపిన సీపిఎం.. జిల్లా కార్యదర్శి.

చారగొండ డిసెంబర్ 19
పల్లె వెలుగు దినపత్రిక :



చారకొండ మండలంలోని ఎర్రవల్లి గ్రామస్తుల రిలే నిరాహార దీక్ష 18వ రోజుకు చేరుకుంది. విదీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వి పర్వతాలు, గౌరవ అధ్యక్షులు జగన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ.. ఎర్రవల్లి గ్రామస్తులు గత 18 రోజుల నుండి శాంతియుతంగా దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ, ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమైన విషయమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో, శాంతియుతంగా గొప్పగా సాగే దీక్షకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా గౌరవ అధ్యక్షులు బి జగన్, కార్యదర్శి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు అంజయ్య, చారగొండ వంగూరు ఏరియా కమిటీ కార్యదర్శి బాలస్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి వెంకటేష్, కార్యదర్శి లక్ష్మయ్య, భీమ్ రాజు, అశోక్ ఎర్రవల్లి భూ నిర్వాసితులు, మహిళలు , యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ను సన్మానించిన సైనిక సంక్షేమ సంఘం.



డిసెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక :

వెల్దండ గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ను సైనిక సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వార్డు సభ్యులుగా ఎన్నికైన పురుషోత్తమా చారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిపిఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మట్ట చంద్రశేఖర్ గౌడ్, వార్డు సభ్యులు పురుషోత్తమ చారి మరియు పలువురు సైనిక సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మల్లెల గ్రూప్స్ ఆధ్వర్యంలో "అందరి క్రిస్మస్" వేడుకలు,,,,,

### 400 మంది వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు దుస్తులు పంపిణీ,,,,,,

ఎమ్మిగనూరు. పల్లె వెలుగు డిసెంబర్ 19









ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (%ూ×జజ%) రాష్ట్ర కార్యదర్శి, మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, వారి సతీమణి మల్లెల సునీల ఆల్ ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో క్రిస్టియన్ రిఫార్మ్డ్ చర్చి (%జ=జ%) ఆవరణంలో "అందరి క్రిస్మస్" ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల దంపతులు 400 మంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో %జ=జ% చర్చి పాస్టర్ రవితేజ వాక్యోపదేశం చేశారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించినప్పుడే నిజమైన మానవత్వమని, క్రీస్తు బోధనలను అనుసరించి, ఆచరించి , ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ అని సందేశం ఇచ్చారు. టిడిపి నాయకులు "కదిరికోట ఆదెన్న" ప్రసంగిస్తూ.డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు కుల మతాలకు అతీతంగా అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నల్ల జాతీయుల హక్కుల కోసం పోరాడిన నెల్సన్ మండేలా సూర్తితో వికలాంగుల హక్కుల కోసం పోరాడిన నల్ల సూర్యుడు" ఆల్ ఫ్రెడ్ రాజు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో %వీూజీ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్ కోట ఖదీర్, జమాతే ముస్లిం హిందూ జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా, మూమెంట్ ఐడియాల్ యూత్ పట్టణ అధ్యక్షులు ముల్లా ఇస్మాయిల్, దివ్యాంగుల సాధికారిక ఫోరం (%ణజుఖీ%) రాష్ట్ర అధ్యక్షులు బీసీ నాగరాజు, న్యూ లైఫ్ స్వఛరేద సంస్థ అధ్యక్షులు యు. సామేల్, మల్లెల గ్రూప్స్ సభ్యులు మల్లెల జీవన్ సుశీల్, సుమాల మత్తు, అజిత్ సతీష్,%జ=జ% సంఘ పెద్దలు %దీూచీూ% దేవ ప్రసాద్, చిక్కెన్న తదితరులు పాల్గొన్నారు.

## రావూస్ లో ఘనంగా "సెమీ - క్రిస్మస్" వేడుకలు...

ఏసుక్రీస్తు బోధించిన 'నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించడమనే' నినాదంతో అడుగులు వేద్దాం...

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 19




ఎమ్మిగనూరు పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ ఇరాన్ అధ్యక్షతన " సెమీ - క్రిస్మస్ "వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ఇరాన్ మరియు కళాశాల ప్రోగ్రామ్ ఇన్చార్జి విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగకు ముందున్న కాలాన్ని" సెమీ క్రిస్మస్" అంటారని, క్రిస్మస్ పండుగ ద్వారా యేసు క్రీస్తు జననం, క్రీస్తు సందేశాలతో నింపబడి ప్రేమ, శాంతి, ఆనందం మరియు ఇతరులకు సేవ చేయాలనే దృక్పథం మొదలైన సందేశాల్ని తెలియజేస్తుందని ఏసుక్రీస్తు ప్రాశస్త్యం గురించి విద్యార్థులకు గుర్తు చేశారు. అంతేగాక మీకు, మీ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు! ఆ భగవంతుడు ఎల్లవేళలా మిమ్మల్ని ఆశీర్వదించుగాక! అలాగే క్రిస్మస్ అనేది ఒక మానసిక ఆనందం,ఈ ప్రకృతిలో ప్రతి మనిషి శాంతి,జాలి,కరుణ,దయతో మెలుగుతూ నిన్నువలే నీపొరుగు వారిని ప్రేమించడం, ఇతరులకు సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ అని,ఈ పండుగ మీ జీవితంలో ఆనందం, శాంతి మరియు సమృద్ధిని నింపేవిధంగా కోరుకుంటున్నామని తెలియజేశారు.

యేసు క్రీస్తు జన్మదినమైన ఈ శుభ సమయంలో, ఆయన చూపిన ప్రేమను, శాంతిని మనమందరం పంచుకోంటూ,

క్రిస్మస్ నక్షత్రపు కోటి కాంతులతో మన కుటుంబాలు వెలుగొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు సంపత్, గోరంట్ల, వెంకటేశ్వర్లు, వీరేష్, నరసింహులు, సోమశేఖర్, వీరేష్, సురేఖ, జ్యోతి, రాణి, హరిణి, రాజేశ్వరి, ధనుంజయ,గోవిందులతోపాటు, అధ్యాపకేతర సిబ్బంది విద్యా రెడ్డి, మారెన్న, జేసుదాస్, శశికళ తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్ మొండి వైఖరికి, నిరంకుశ వైఖరికి నిరసన,,,,,

ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 19





నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు డిపో నందు డిపో మేనేజర్ నిరంకుశ వైఖరికి నిరసనగా ఎర్రబ్యలతో మొదటి బస్సు నుండి ఉద్యోగులంతా ఎర్ర బ్యాడ్జీలతో ధరించి ఉద్యోగానికి హాజరయ్యారు.

ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ తీర్మానంతో డిపో మేనేజర్ మదిలేటి నాయుడు ఏకపక్ష నిర?యాలతో ఒకే యూనియన్ కు ఉత్తను పలుకుతూ ఏ సమస్యను చెప్పిన పెడచెవిన పెడుతూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నందుకు గురువారం ,శుక్రవారం

ఎర్ర బ్యాడ్జీలతో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు కమిటీ 2 వ రోజు నిరసన తెలిపారు. డిపోలో ఉద్యోగుల సమస్యలు తీర్చే దిశగా ఆలోచించాల్సిన డిపో మేనేజర్ ఒకే యూనియన్ మాటలను వింటూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు సమస్య వినిపిస్తున్న పట్టించుకోకుండా అప్పుడే పని ఉన్నట్లు వెళ్దాం రండి నటరాజ్ అంటూ వెళ్లిపోతున్నారు. నటరాజ్ ఎస్. డి. ఐ. డ్రైవర్లకు శిక్షణ ఇస్తూ కేఎంపిఎల్ ఇచ్చే సూచనల ను ఇవ్వాల్సింది బదులు డిపో మేనేజర్ గారితో తిరుగుతూ గడిపేయడం గమనార్హం. డిపోలో సమస్యలను తీర్చే బదులు డిపో మేనేజర్ పెంచి పోషిస్తూ డిపోలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులను అశాంతికి గురి చేస్తున్నారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో మేనేజర్ మొండి వైఖరిని నిరసిస్తూ ఈరోజు రెడ్ బ్యాడ్జిలను ధరించి నిరసన తెలిపారు. నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తాక్ తెలిపారు.

ముఖ్య సమస్యలు:

1) రెండున్నర సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న చార్ట్ కౌన్సిలింగ్ వెంటనే జరపాలని

2) అవకతవకలకు పాల్పడుతున్న ఏ డి సి రాజును చార్ట్ దగ్గర నుండి వెంటనే తొలగించాలని, 3) చెప్పుడు మాటలు విని నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులను లేని కారణాలు సృష్టించి భయభ్రాంతులకు గురి చేయడం మానాలని,

4) ప్రతి ఆర్జీ ఉన్న బస్సులను మెకానిక్ లతో పని చేయించి ఆర్జీ లేకుండా కండిషన్ వాహనాలను లైనుకు ఇవ్వాలని,

5) ఎవరైనా సభ్యులు డిపోలోని సమస్యలను చెబితే విని పరిష్కరించి లేక పరిష్కరించే మార్గాన్ని చూడాలని,

6) ఇదివరలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఇచ్చినటువంటి ఐదు మెమొరాండం లలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అట్లు కాణిపక్షంలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు కమిటీ ఉద్యోగుల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో అధ్యక్షులు రఫిక్ తెలుపుతూ డిపో మేనేజర్ ఇలాగే ప్రవర్తిస్తే మా యూనియన్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ రీజనల్ సహాయ కార్యదరిషి టి. సి.వెంకటేష్ పాల్గొన్నారు.. 2వ రోజు ఎర్ర బ్యాడ్జీలతో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యనిటీ అసోసియేషన్ డిపో చీఫ్ అడ్వైజర్ వై ఆర్ చంద్ర పాల్గొన్నారు, డిపో వైస్. ప్రెసిడెంట్ యు . ఎమ్. శేఖర్, ప్రచార కార్యదర్శి గిరి, కోశాధికారి ఎం .చంద్రయ్య, సహాయ కార్యదర్శి కె మదర్ సాహెబ్, అసిస్టెంట్ సెక్రటరీ షరీఫ్, మరియు ఎంఎల్ రెడ్డి, మంజుల,హెచ్ ఎస్ సి ఎం బాబు, , ఎల్ బి నవాజ్, పి రంగడు, , గుడికల్ శేఖర్, ఎం. హనుమంతు, ఎస్ బషీర్, కే . ఎం.బాషా, పాల శీను, తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్ తో చర్చలు: డిపో మేనేజర్ మదిలేటి నాయుడు ఎర్రబెడ్జులతో నిరసన చేస్తున్న నేషనల్ మజర్ యూనిటీ అసోసియేషన్ డిపో అధ్యక్షులను మరియు కార్యదర్శులను చర్చలకు ఆహ్వానించారు.ఉదయం 10.00 గంటల నుంచి డిపో అధ్యక్షులు ఎస్ఎం రఫీ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, సహాయ కార్యదర్శి మదర సాహెబ్, సంయుక్త కార్యదర్శి వై. నీలకంఠ పాల్గొనగా డిపో మేనేజర్ తో సహా డిపో హెడ్ కానిస్టేబుల్ నారాయణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అసిస్టెంట్ ఫోర్ మెన్ ఆంజనేయులు సూపర్ ఇంటెండెంట్ పంపాపతి గార్లు పాల్గొన్నారు.

విషయాన్ని సావధానంగా మాట్లాడుతూ ఏడి సీ రాజును తొలగించి సఫలింగ్ చేస్తామని మాకు ఒక వారం టైం ఇవ్వాలని కోరారు. చార్ట్ కౌన్సిలింగ్ గురించి మాట్లాడడానికి సాయంత్రం నాలుగు గంటలకు ఇరు యూనియన్లు పాల్గొనాలని కోరారు. ఇదివరకటిలో గత నెల 30వ తేదీ కూడా ఇలాగే చెప్పి దాటవేశారని ఇప్పటికైనా మాట మీద ఉండాలని డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ కోరారు. ఒకవేళ ఆలస్యమైనట్లయితే సమస్యల పరిష్కారం కోసం తాము ధర్నాలు చేపడతామని అవసరమైతే సమ్మెకు వెళ్తామని అధ్యక్షులు రఫిక్ హెచ్చరించారు.

## రైతుల ఇబ్బందుల దృశ్య సర్వేయర్ ను నియమించండి



**- కల్వకుర్తి ఆర్డీఓకు వినతి పత్రం అందజేత**

**కల్వకుర్తి డిసెంబర్ 19, ( పల్లె వెలుగు )**

కల్వకుర్తి డివిజన్ పరిధిలోనీ ఊర్కొండ తహసీల్దార్ కార్యాలయంలో రైతుల ఇబ్బందుల దృశ్య సర్వేయర్ ను నియమించాలని ఊర్కొండ మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు పేర్కొన్నారు.శుక్రవారం రోజు కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎంపీ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఊర్కొండ తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ లేనందున రైతులు,పొలం పట్టదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే ఊర్కొండ మండల తాహసిల్దార్ కార్యాలయానికి సర్వేయర్ ను నియమించాలని ఈ సందరరేగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు , మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే.. కసిరెడ్డి.



**వెల్దండ డిసెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండలం మర్రిగుత తండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ మద్దతుతో సర్పంచిగా గెలిచిన వ్యక్తి భాగ్యమ్మ, పోల్ సింగ్ నాయక్ దంపతులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సన్మానించారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్రిగుంట తండా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఎమ్మెల్యే నారాయణరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా కొత్త పాలకవర్గం ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపి, వార్డు సభ్యులు కేశ్య,దేశ్య, గద్వాలి, సాలి, అనిత ,సంతోష్ ,సావిత్రి, నాయకులు చందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లను సన్మానించిన శంకర్ నాయక్.



ఉందన్న డిసెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను లంబాడి హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్ సన్మానించడం జరిగింది. వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, గుండాల సర్పంచ్ శిరీష వెంకటయ్య యాదవ్ లను శుక్రవారం మండల కేంద్రంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసి నాయకులు బిక్షపతి నాయక్, బాబురావు నాయక్, నర్సింగ్ నాయక్, విజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ అవగాహన సదస్సులో కళాబృందం.

**వెల్దండ డిసెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం టిబి అవగాహన కళాజాత కార్యక్రమంలో కళాకారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా కళాకారులు టీబీ వ్యాధి లక్షణాలను ముందస్తుగా గుర్తించి , చికిత్స తీసుకుంటే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని తెలిపారు. బలవర్ధకమైన ఆహారం తీసుకుంటూ జాగ్రత్తలు పాటించడం వల్ల టీబీ వ్యాధిని పూర్తిగా నయం చేయొచ్చని డాక్టర్ సింధు తెలిపారు.ఎస్బిఐఎఫ్ వారి ఆధ్వర్యంలో భవిష్య భారత్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ సజాద్ అలీ, ఎక్సరే డిపార్ట్మెంట్ అమన్, ఎంఎంయూ ఆపరేటర్ కనీల్, మెడికల్ ఆఫీసర్ సింధు, ఏఎన్ఎం, మరియు ఆశావర్కర్లు వీక్షకులు రామాంజనేయులు, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధుడి అదృశ్యం ..కేసు నమోదు.

**వెల్దండ డిసెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల కేంద్రానికి చెందిన సిద్దయ్య తండ్రి వెంకటయ్య అనే వృద్ధుడు తప్పిపోయిన సంఘటన వెల్దండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన సిద్దయ్య ముదిరాజ్ ఇంటి నుండి తప్పిపోయి హైదరాబాద్ లోని తిరుమలగిరి ప్రాంతంలో ఒంటరిగా తిరుగుతూ.. అక్కడి పోలీసులకు కనబడడం జరిగిందని పేర్కొన్నారు. కాబట్టి ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు. ఎస్సై వెల్దండ 8712657756తిరుమలగిరి పోలీస్. 8712521502 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.**



# ప్రభుత్వ స్కూల్‌లో ఆర్‌ఓ ప్లాంట్



హైదరాబాద్ : మంచినీటి కోసం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న కైండ్ ఇండియా.. రూ. 1.5 లక్షలతో ఆర్‌ఓ (రివర్స్ ఆస్మోసిస్) వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. నాచారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కైండ్‌వేవ్స్ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ కుంద ప్రతాప్ ఆర్‌ఓ ప్లాంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. పాఠశాలలో తాగునీటి సమస్యను తీర్చిన కుంద ప్రతాప్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చినబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

**వెల్దామా డిసెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన రేవల్లి సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించి దృతదేహానికి పూలమాలలు వేసి

నివాళులర్పించి, మృతుని కుటుంబానికి రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుద్దేటి ప్రభాకర్, వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం, బిజెపి నాయకులు గంగరాతి శ్రీశైలం, కోట్ల శేఖర్, అంజయ్య ,నారాయణరెడ్డి, రేవల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# "అణు" సమర్పణం

కేంద్రప్రభుత్వం తెచ్చిన "అణుశక్తి ప్రయివేటీకరణ బిల్లు" మనదేశ అణువిధానంలో ఒక ప్రమాదకరమైన మలుపు. ప్రభుత్వ నియంత్రణ, జాతీయ భద్రత, ప్రజల జీవనహక్కు వంటి మౌలిక అంశాలను ప్రశ్నార్థకంగా మారుస్తూ.. అణుశక్తిని పెట్టుబడికి అప్పగించే ఏలినవారి కుతంత్రాలకు నిదర్శనం. ఈ బిల్లు ఆమోదం పొందిన తీరే వారి ఉద్దేశ్యాన్ని బహిర్గతం చేస్తోంది. పార్లమెంటులో విస్తృతచర్చకు తావు లేకుండా, స్టాండింగ్ కమిటీకి పంపకుండా, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు, ప్రతిపక్షాలు లేవనెత్తిన ఆందోళనలను పూర్తిగా పక్కనపెట్టి, సంఖ్యా బలంతో చట్టాన్ని నెగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్లింది. ఇలా ప్రజాస్వామ్యంలో విధాన నిర?యాలకు అవసరమైన ప్రజావాదనలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకర సంకేతం. అణుశక్తి వంటి అత్యంత వ్యూహాత్మక రంగంలో ప్రయివేటు పెట్టు బడులకు ద్వారాలు తెరవడమంటే కోరి కొరివితో తలగోక్కోవడమే. ఇది సాధారణ మౌలిక వసతి రంగం కాదు. జాతీయ భద్రత, పర్యావరణ రక్షణ, తరతరాల ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన రంగం. అలాంటి రంగంలో "పెట్టుబడుల ఆకర్షణ", "సామర్థ్య విస్తరణ" అనే ఆర్థిక పదజాలం మాటున ప్రజల ప్రాణాలను, దేశ ప్రయోజనాలను బలిచేయడానికి కేంద్రం పూనుకోవడం ఆందోళనకరం.

అణుశక్తి అంటేనే అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలు అవసరమైన రంగం. దేశ రక్షణ, అంతర్జాతీయ ఒప్పందాలతో ముడిపడి ఉన్న రంగం. కేవలం ఓ సాధారణ విద్యుత్ ఉత్పత్తి రంగం కాదు. ఒక చిన్న తప్పిదం కూడా మహావిపత్తుగా మారే స్వభావంగల సున్నితమైన రంగం. ఏ చిన్న వైఫల్యం తలెత్తినా దాని ప్రభావాలు కొన్ని తరాల వరకూ కొనసాగే ప్రమాదకరమైన రంగం. ఈ కారణాల వల్లనే స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం ఈ రంగాన్ని పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచింది. ఇది యాద ృచ్ఛికే నిర?యం కాదు. అణుశక్తి అనేది కొందరి లాభాల కోసం కాదు, ప్రజలందరి ప్రయోజనాల కోసమని అప్పటి నాయకత్వం భావించింది. అందుకే అణుశక్తిపై పూర్తిగా ప్రభుత్వ నియంత్రణ, భద్రత పట్ల రాజ్యం బాధ్యత, పార్లమెంటరీ పర్యవేక్షణ, ప్రజలతో చర్చలకు అవకాశం అనే సూత్రాలపై ఈ రంగాన్ని నిర్మించింది. ఇప్పటి నాయకత్వం ఈ చారిత్రక ద ృక్పథాన్ని విస్మరించి, అణుశక్తిని ప్రయివేటు పెట్టుబడులకు అప్పగించజూస్తోంది. ఇది గతాన్ని తిరస్కరించడం మాత్రమే కాదు,




భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడా. ఈ ప్రయివేటీకరణ బిల్లు మూడు కీలక మార్పులను ముందుకు తెచ్చింది.

మొదటిది, అణు విద్యుత్ ఉత్పత్తిలో ప్రయివేటు సంస్థలకు ప్రత్యక్ష ప్రవేశం. రెండోది, అణుప్రమాదాల బాధ్యతనుంచి ప్రయివేటు యాజమాన్యాలను తప్పించడం. మూడోది, 'సంస్కరణల' పేరిట భద్రతా నియమాలను సడలించడం%ా% ఈ మూడు కలిపి చెప్పేది ఒక్కటే. అణుశక్తిని కార్పొరేట్ వ్యాపారంగా మార్చడం. లాభాలు ప్రయివేటు కంపెనీలకు, ప్రమాదాలు ప్రజలకు. సర్కారువారి రాయితీలూ చట్టపరమైన రక్షణలు ప్రయివేటు సంస్థలకు, ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్యలు, పర్యా వరణ విధ్వంసాలు, విపత్తుల భారాలు ప్రజలకు. ఇదే ఈ బిల్లు సారాంశం. ఒక అణు ప్రమాదం జరిగితే ప్రయివేటు కంపెనీలు మూతవేసి వెళ్లిపోతాయి. కానీ, అవి పోతూ వదిలిన భయంకరమైన రేడియేషన్ ప్రభావం వెళ్లిపోదు. ఇక్కడి గాలిలో ధూళిలో, నేలలో నీటిలోనే కాదు.. మానవశరీరంలోని నరనరాల్లో నిలిచిపోతుంది. ఇందుకు మూల్యాన్ని చెల్లించేది ప్రజలే. అదే ప్రభుత్వరంగంలో ఉంటే, అణుశక్తి సంస్థలపై పార్లమెంటు పర్యవేక్షణ ఉంటుంది. ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉంటుంది. ప్రభుత్వాలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఉంటుంది. కానీ ప్రైవేటీకరణతో ఈ నియంత్రణ వ్యవస్థ మొత్తం నిర్వీర్యమవుతుంది.

'వాణిజ్య గోప్యత' అనే ముసుగులో ప్రజా భద్రతకు సంబంధించిన సమాచారం రహస్యంగా మారుతుంది. చివరికిది ప్రజాస్వామ్యాన్ని పెట్టుబడిదారుల ప్రయోజనాలకు లోబరిచే ప్రక్రియగా తయారవుతుంది. ప్రభుత్వం చెబుతున్నట్టు దేశానికి అణుశక్తి అవసరమే కావొచ్చు. కానీ అవసరాల పేరుతో అత్యంత ప్రమాదకరమైన ఈ రంగాన్ని ప్రయివేటీకరించడమే ఏకైక మార్గమా? సౌర, పవన, పునరుత్పాదక శక్తి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నప్పుడు ప్రభుత్వం ఎందుకు ఈ ప్రమాదకర దారినే ఎంచుకుంది? ఈ ప్రశ్నకు సమాధానం స్పష్టం. ఇది దేశ ప్రయోజనాల కోసం ఉద్దేశించిన అణువిధానం కాదు, కార్పొరేట్ల ధనదాహానికి ప్రభుత్వమిచ్చే బహుమానం. రాజ్యం ప్రజల పట్ల బాధ్యతలను వదిలేసి, కార్పొరేట్ల సేవలో తరించే ఏజెంట్‌గా మారుతున్న సంకేతం. కార్పొరేట్లకు మోడీ సర్కారు చేస్తున్న ఊడిగానికి ఈ బిల్లు ఒక క్లాసిక్ ఉదాహరణ. ఇది ప్రజాస్వామ్యానికి, జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు. నిజంగా అణుశక్తి ప్రజల కోసమే అయితే నియంత్రణ ప్రజల చేతుల్లో ఉండాలి. ఈ మౌలిక సూత్రాన్ని విస్మరించిన ఏ విధానమైనా ప్రజా వ్యతిరేకమే. ఈ బిల్లు అలాంటి ప్రజా వ్యతిరేక విధానమే.

# అసమానతల అగాధం-బ్రిటిష్ పాలన కన్నా అధ్వానం

%అసమానతల అధ్యయన క ృషిలో పేరుగాంచిన థామస్ పికెట్టి బ్రిటిష్ పాలన నాటికంటే ఇప్పుడే భారత దేశంలో అసమానతలు అధికంగా వున్నాయని వ్యాఖ్యానించారు. దాంతో పెద్ద దుమారం చెలరేగింది. అయితే ఇప్పుడు ఆయన పరిశీలనే వాస్తవమని మరింత స్పష్టంగా నిరూపించింది. అందరికీ అందుబాటులోకి వచ్చిన అంతర్జాతీయ అసమానతల నివేదిక 2026 వాటికి సంబంధించిన సమస్యలను తేటతెల్లం చేస్తున్నది. చాలా విజ్ఞానవంతంగానూ విషయ సంపన్నంగానూ వున్న ఆ నివేదికనే ఇలా పేర్కొంటున్నది: ''ప్రపంచ అసమానతల నివేదిక 2026 మూడవదిగా వెలువడుతున్నది. 2018, 2022 తర్వాత కీలకమైన సిరీస్‌గా ఇది వస్తున్నది. ప్రపంచవ్యాపితంగా రెండువందల మందికి పైగా మేధావుల క ృషి ఆధారంగా ఇది కూర్పు చేయబడింది. వారు ప్రపంచ అసమానతల అధ్యయన ప్రయోగశాలతో అనుబంధంగా వుంటున్నారు.

ప్రపంచ అసమానతల చారిత్రిక పెరుగుదలకు సంబంధించిన అతి పెద్ద డేటా సేకరణకు వారు దోహదపడుతున్నారు. అసమానతలకు సంబంధించి ప్రపంచ వ్యాపిత చర్చలకు ఈ సమిష్టి క ృషి గొప్పగా సహాయపడగలదు. విధాన నిరే?తలు, పౌరులు, అసమానతల తీవ్రతనూ, కారణాలనూ అర్థం చేసుకునే తీరును మార్పు చేయడానికి ఈ బ ృందం క ృషి సహాయ పడింది. ప్రపంచ సంపన్నులను వేరుగా వుంచే ప్రక్రియనూ పైన పెరిగే విధంగా పన్ను వ్యవస్థను మార్చవలసిన అవ సరాన్ని అర్థమయ్యేలా చేశారు. అంతర్జాతీయంగా ద్రవ్య సంస్కరణలపై సంపద పన్ను, పున:పంపిణీ వేదికలపైన జాతీయ పార్లమెంటుల నుంచి జి20 వరకూ లేవనెత్తడానికి ఈ సమాచారం అందింది.'

కుబేరుల కులుకులు

ప్రస్తుత కాలం భారతీయ మహా కుబేరులకు స్వర?యుగంగా మారిందని తాజా నివేదిక చెబుతున్నది. దానివల్ల ప్రపంచంలోకెల్లా అత్యధిక అసమానతలను స ృష్టించింది. అమెరికా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల కన్నా భారతదేశం లోనే అసమానతలు ఆకాశమంటుతున్నాయి. భారతీయ సంపన్నులకూ పేదలకూ మధ్య అంతరం ఎంత భారీగా వుందంటే ఒక విధంగా చూస్తే బ్రిటిష్ వలస పాలనలోనే ఈ సంపద పంపిణీ ఇప్పటికన్నా కొంత సమానతతో వుండేది. పికెట్టితో సహా ఈ అధ్యయనం రూపొందించిన ఆర్థికవేత్తల బ ృందం మాట ఇది. ''ప్రస్తుతం భారతదేశంలో మహా కుబేరుల సంఖ్య రెండు వందల డెబ్బయి ఒకటి. 2023లోనే కొత్తగా తొంభై నాలుగు మంది ఈ జాబితాలో చేరారని 2024 హురున్ పరిశోధనా సంస్థ సంపన్నుల జాబితా చెబుతున్నది. అమెరికాను మినహాయిస్తే మరే దేశంలోనూ ఇంత సంఖ్యలో బిలియనీర్లు లేరు.

వారి సంపద మొత్తం కలిపి చూస్తే లక్ష కోట్ల డాలర్లు. మరో విధంగా చూస్తే మొత్తం ప్రపంచ సంపదలో ఏడు శాతమన్నమాట. ప్రపంచంలోనే అతి సంపన్నులైన జెఫ్ బెజోస్, ఎలన్‌మస్క్ వంటి వారి బ ృందంలో కలసిపోయే విధంగా వున్నారు ముఖేష్ అంబానీ, గౌతం అదానీ, సజ్జన్ జిందాల్ వంటి వారు. బ్రిటిష్ కాలం నాటి వలస పాలనా శక్తుల కంటే భ్రారతదేశ ఆధునిక బూర్జువా వర్గం నాయకత్వంలోని బిలియనీర్ రాజ్ ప్రస్తుతం అధిక అసమానతతో నడుస్తున్నది.'' అని రాశారా రచయితలు. ఈ వ్యాఖ్యానం ప్రత్యేకించి చాలా కఠోరంగా కనిపిస్తుంది. ఎందుకంటే ఒకవైపున బార్క్‌లేస్ అధ్యయనాల అంచనా ప్రకారం ఎనిమిది శాతం జీడీపీ పెరుగుదలతో భారత ఆర్థిక వ్యవస్థ అభివ ృద్ధి చెందుతున్నట్టు చెప్పడం వింటున్నాం. మరికొందరైతే 2027 నాటికి ఇండియా, జపాన్‌నూ జర్మనీని దాటేసి ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిరవేస్తుందనే అంచనాలు ఇస్తున్నారు.

అన్నీ చూశాకే నివేదిక

కాని ప్రపంచ ఆర్థిక అసమానతల అధ్యయనశాల రచయితలు ఈ నిర?యానికి రావడానికి చాలా విషయాలు సేకరించారు. దేశపు మొత్తం రాబడి, అలాగే సంపదలో అగ్రభాగాన వున్న ఒక్క శాతం మంది చేతుల్లో ఎంత కేంద్రీక ృతమైందో పరిశీలించారు. ఆదాయం అంటే ఆర్జనల మొత్తం కాగా పొదుపు, మదుపు ఇతర వనరులపై వడ్డీ కాగా, సంపద (లేదా నికర సంపద) అంటే ఆయా వ్యక్తుల లేదా గ్రూపుల స్వంత ఆస్తిగా పరిగణించారు. జాతీయాదాయ లెక్కలను సంపద మొత్తం వివరాలనూ పన్ను పట్టికలనూ సంపన్నుల జాబితాలనూ ఆదాయాలు వినిమయం, సంపదలపై సర్వేలనూ లెక్కకట్టి మరీ ఈ వివరాలు నిగ్గుతేల్చారు. సంపదను లెక్కకట్టడం కోసం ఆ ఆర్థికవేత్తలు 1922లో బ్రిటిష్, ఇండియా ప్రభుత్వాలు విడుదల చేసిన పట్టికలను పరిశీలించారు. 1930లలో రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో అసమానతలు అత్యధికంగా నమోదైనాయి. ఆ కాలంతో సహా లెక్క తీసుకుని 1947లో దేశానికి స్వాతంత్ర్యం వరకూ లెక్కలు తీశారు.

ఈ మొత్తం కాలంలో చూస్తే దేశంలో అత్యధిక సంపన్న శ్రేణిలో వున్న ఒక్కశాతం మంది చేతుల్లో 20 నుంచి 21 శాతం జాతీయ సంపద వుంది. ఈ రోజున ఇదే ఒక్క శాతం అత్యధిక సంపన్న శ్రేణి దేశ ఆదాయంలో 22.6 శాతం కలిగివున్నారు. అదేవిధంగా సంపద అసమానతలు కూడా ఈ ఆర్థికవేత్తలు అధ్యయనం చేశారు. 1961లో భారత ప్రభుత్వం సంపద, అప్పులు, ఆస్తులు వంటి వాటిపై మొదటి భారీ ఇంటింటి సర్వే నిర్వహించింది. అదే సమయంలో ఫోర్బ్స్ బిలియనీర్ సూచీ సమాచారం జోడించి పరిశోధించింది. వీటన్నిటి ద్వారా తేలిందేమంటే దేశంలో అతి సంపన్నులైన ఒక శాతం మంది చేతుల్లో జాతీయ సంపద 40.1 శాతం పోగుపడి వుంది.

దీనికి కారణమేమంటే భారతదేశ మహా కుబేరుల సంఖ్య 1991లో ఒకే ఒక్కరుగా వుంటే 2022 నాటికి 162కు పెరిగింది. ఈ వ్యక్తులందరి చేతుల్లో మొత్తం సంపద భారత దేశ మొత్తం సంపదతో పోల్చి చూస్తే 1991లో ఒక శాతం వుంటే 2022లో 25 శాతానికి చేరింది. అని ఆ రచయితలు పేర్కొన్నారు. 2014లో భారతీయ జనతా పార్టీ తొలిసారి అధికారం చేపట్టాక ఈ అసమానతలు మరీ వేగంగా పెరిగిపో తున్నట్టు కూడా ఆ నివేదిక గుర్తించింది. గత పదేళ్ల కాలంలో చేపట్టిన ప్రధానమైన రాజకీయ, ఆర్థిక సంస్కరణల గురించి ఆ నివేదిక ఇలా వ్యాఖ్యానించింది: 'నిర?యాధి కారం కేంద్రీకరించుకున్న ఒక నిరంకుశ ప్రభుత్వం బడా వ్యాపార వరాలకూ ప్రభుత్వానికి మధ్య కుమ్మక్కు ఇందుకు దారి తీసింది. దీనివల్ల సమాజంపైనా సర్కారు పైనా శ్రుతిమించిన పట్టు పెంచుకునే వీలు కలిగింద'ని నివేదిక తెల్పింది.

సర్కారూ చెప్పినవే

ఆరోగ్యం, విద్య, పౌష్టికాహార రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెంచడం తప్పక జరగాల్సివుందని కూడా నివేదిక అభిప్రాయపడింది. 2022-23 కాలంలో భారత దేశంలో అగ్రభాగాన వున్న 167 మంది వ్యక్తుల నికర సంపదపై కేవలం రెండు శాతం సూపర్ పన్ను విధిస్తే జాతీయ ఆదాయంలో 0.5 శాతం రాబడి పెరుగుతుందని అంచనా కట్టింది. తద్వారా ప్రభుత్వం ఈ అవసరమైన పెట్టుబడులు పెట్టడానికి సదుపాయం కల్పించే అమూల్యమైన ద్రవ్యపరమైన వెసులుబాటు దొరుకుతుందని ఆ రచయితలు అంటున్నారు. ఏమైనా 2018-2022 మధ్య కాలంలో ప్రపంచ అసమానతల నివేదికల్లో భారత దేశానికి సంబంధించిన అధ్యాయాల్లో ఇలాంటి ధోరణుల గురించే పొందు పరిచారు.

అవే ఇప్పుడు మరింత ప్రస్ఫుటమయ్యాయి. అయితే ఇది కేవలం పరిశోధన ఆధారంగా తీస్తున్న సైద్ధాంతిక సూత్రీకరణ మాత్రమే కాదు. ఈ ప్రభుత్వమే ఇస్తున్న వాస్తవాల్లోనూ ఇదే కనిపిస్తుంది. 2014-15 నుంచి 2023-24 మధ్య కాలంలో భారీ పరిశ్రమలు సర్వీసులకు సంబంధించి రూ. 9,26, 947 కోట్ల రుణాలను పారుబాకీలుగా (ఎన్‌పిఎ) ప్రకటించినట్టు ప్రభుత్వం పార్లమెంటు ప్రస్తుత సమావేశా లలోనే లోక్‌సభలో తెలియజేసింది (మూలాధారం: రిజర్వు బ్యాంకుగా పేర్కొంది). అదే విధంగా కార్పొరేట్ పన్నులకు సంబంధించి 2019-20 నుంచి 2023-24 మధ్య కాలంలో రూ.3,67,261 కోట్ల రాబడిని రద్దు చేసినట్టు ఇదే కాలానికి ఇచ్చిన రెవెన్యూ లెక్కలు చెబుతున్నాయి.

అంతులేని అగాథం, కింకర్త్యం?

మరోవైపున చూస్తే శ్రామిక ప్రజానీకం జీవనోపాధిని నిర్దాక్షిణ్యంగా హరించి వేయడం జరుగుతున్నది. కొత్త లేబర్ కోడ్‌లు, నిరీ?త పని దినాలలో ఎన్‌ఆర్‌ఇజిఎ పని హక్కు ఎత్తివేత వంటివి జరుగుతున్నాయి. 2012 ఏప్రిల్4-9 తేదీలలో కేరళలోని కొజికోడ్‌లో జరిగిన సీపీఐ(ఎం) 20వ మహాసభ కొన్ని సిద్ధాంత సమస్యలపై ఆమోదించిన తీర్మానంలో మేము ఇలా చెప్పాము: ఏమైనా ప్రస్తుత నయా ఉదారవాద దాడిలో ముందు కొచ్చిన రెండు ధోరణులు దాన్ని నిలబడలేనిదిగా మారుస్తాయి. ఈ విషయం నొక్కి చెప్పడానికి ప్రపంచీకరణకు సంబంధించిన రెండు ముఖ్య లక్షణాలను మరోసారి పేర్కొనవలసి వుంటుంది? మొదటిది: ఈ ప్రక్రియ వల్ల దేశాలలో అంతర్గతంగా పేదలు సంపన్నుల మధ్య అలాగే సంపన్న దేశాలు వర్ధమాన దేశాల మధ్య ఆర్థిక అసమానతలో అది ముడిపడి వుంటుంది.

రెండవది: ప్రపంచీకరణ ఉపాధిరహిత అభివ ృద్ధి అనేదాన్ని తీసుకొచ్చింది. ''ఎందుకంటే లాభాలను అత్యధికంగా పిండుకునే పథకం వల్ల అనివార్యంగా మానవ శ్రమ బదులు మరింత సాంకేతికను పెంచడమే జరుగుతుంది గానీ మానవ వనరుల సమర్థతను పెంపొందించడం జరగదు''. కనుక ముందున్న మార్గం స్పష్టంగా కనిపిస్తూనే వుంది. అసమానతల తీవ్రతరం, ఉద్యోగాలు లేకుండా చేయడాన్ని ఎదుర్కొంటూ శక్తివంతంగా పోరాటాలు చేయవలసి వుంటుంది. ఈ అంశంపై అత్యధికంగా సమీకరించడం శ్రామిక ప్రజానీకానికి అవసరం. అలాంటి పోరాటం జరక్కపోతే భారతదేశం అత్యంత దారుణంగా కొద్ది మంది సంపన్నుల రాజ్యం (ప్లూటోక్రసీ)గా మారి సమాజమే అల్లకల్లోలమవుతుంది.

# సబ్బుకు బదులుగా

ముఖం కడుక్కోవడానికి సబ్బును ఉపయోగిస్తాం. ఇది సర్వసాధారణం. అయితే కొందరు సబ్బులతో పాటు ఫేస్ వాష్‌లను సైతం ఉపయోగిస్తారు. కానీ ఇవన్నీ ముఖంపై ఎంతో కొంత ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. ముఖానికి సహజమైన వస్తువులను ఉపయోగిస్తే మరింత మేలు జరుగుతుందని సూచిస్తుంటారు. మరి ముఖాన్ని సబ్బుకు బదులు ఉపయోగించాల్సినవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

శనగపిండి సహజమైన క్లెన్సర్‌గా చెబుతుంటారు. ఇప్పటికే మన పెద్దవాళ్లు శనగపిండిని ఉపయోగిస్తుంటారు. ఇది చర్మం నుంచి ఆయిల్‌ను సహజంగా తొలగిస్తుంది. ఇందుకోసం పెరుగు లేదా పాలలో ఒక టేబుల్ స్పూన్ శనగపిండిని కలిపి పేస్ట్‌లాగా చేయాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల



తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది ముఖం నిగనిగలాడుతుంది.

ఇక బియ్యం పిండి కూడా ముఖాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఉపయోగపడుతుంది. ఇందుకోసం ఒక టేబుల్ స్పూన్ బియ్యం పిండిని నీళ్లలో లేదా పాలలో కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. అనంతరం ఆ పేస్ట్‌ను ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

%--% ఇక పెరుగు కూడా ముఖాన్ని సహజంగా రక్షిస్తుంది. ఇందుకోసం పెరుగును ముఖానికి అప్లై చేసి కాసేపు మసాజ్ చేయాలి. ఇలా 20 నిమిషాల పాటు చేసిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

%--% అలోవెరా జెల్ ముఖ చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు మీ ముఖానికి జెల్ అప్లై చేసుకోవాలి. ఉదయం నిద్రలేచిన వెంటనే చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ముఖంగా స్మూత్‌గా మారుతుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com